**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:116 | శుక్రవారం నవంబర్ 21 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం



## 27మంది మంత్రులు కూడా ప్రమాణం
## ప్రమాణం చేయించిన గవర్నర్
## హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

పాట్నా,నవంబర్ 20(ఆర్ఎన్ఎ): బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం..



మిగతాది 2లో

## తిరుచానూరు ఆలయాన్ని సందర్శించిన
# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



2లో

## ఐ-బొమ్మ రవి తొలిరోజు కస్టడీ.. బ్యాంక్ లావాదేవీలపై ఆరా

నెట్‌వర్క్, ఇంటర్నెట్ సోర్స్‌లపై విచారించారు.
రవిపై ఫారెనర్స్ యాక్ట్ సెక్షన్‌ను కూడా జోడించారు.
ఎన్ఆర్ఈ, క్రిప్టో కరెన్సీ, వ్యాలెట్లు, బ్యాంక్ ఖాతాలపై విచారణ చేశారు.
వెబ్‌సైట్, ఐపీ అడ్రస్ సర్వర్లపైనా దృష్టి పెట్టారు.

## 'మేధావి' ఉగ్రవాదులు మరింత ప్రమాదకరం: 'సుప్రీం'లో పోలీసుల వాదన



2లో

ఢిల్లీలో 2020లో జరిగిన అల్లర్లకు సంబంధించి నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితరుల బెయిల్ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు.

# ఉరుములు, మెరుపులు, పెనగలూరు & పుల్లంపేట మండలాల్లో...!!

- తుంపర్లు పులకరింతలు.. రైల్వే కోడూరు సూర్య నగరు లో, తిరుపతి.. విజయవాడ స్టార్ హొటల్స్ లో..??
- నియోజకవర్గానికి వనె తెస్తారు.. ప్రజలు అనుకుంటుంటే.. ప్రజా ప్రతినిధులు, తల ఒంపులు తీసుకొస్తున్నారు..!
- ఏమీ తెలియనిట్టు వ్యవహరిస్తున్న ప్రజలు చేత ఒట్లేపిచ్చుకున్న పెద్దలు..!
- వీళ్ళ చేష్టలకు తలలు పట్టుకుంటున్న రాష్ట్ర యంత్రాంగం...!
- అయోమయంలో పడి, అసహ్యించుకుంటున్న ప్రజలు..!!

మిగతాది 2లో

## తక్షణ అఫిడవిట్ కోరుతూ.. కడియం, దానంకు స్పీకర్ నోటీసులు

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై వివరణ కోరుతూ.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ మరోసారి నోటీసులు ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా.. పేజి 2లో



## తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: మంత్రి నాదెండ్ల



ఐగుంటూరు: ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. పేజి 2లో

# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

విజన్ ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చు
2వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటన
కస్తూర్బా, గురుకుల పాఠశాలల సందర్శన
విద్యార్థులతో కలిసి ఆటోలో భోజనం
ఎన్టీఆర్, కలామ్, చంద్రబాబులను స్ఫూర్తిగా తీసుకోండి
క్రీడల్లో రాణించేవారికి ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం



2లో

## గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం



2లో

## టీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి.. ఇప్పుడు రేవంత్ ఏం చేస్తారో?: బండి సంజయ్



2లో

## కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ: హరీశ్‌రావు



2లో

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లతో భద్రతా బలగాలు పెద్ద విజయం సాధించాయి: ఏపీ డీజీపీ



2లో

జనసముద్రం



# కోనరావుపేట హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్ కన్నుమూత

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 20)**



కోనరావుపేట మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్ ఈరోజు అనారోగ్య కారణాల వలన కన్నుమూశారు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు ఆయన మరణవార్త తెలుసుకున్న పోలీస్ అధికారులు సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు గత కొన్ని రోజులుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించారు ఆయన తన విధి నిర్వహణలో చూపిన నిబద్ధత అంకితభావం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచింది ఆయన మృతి పోలీస్ శాఖకు ముఖ్యంగా కోనరావుపేట మండల ప్రజలకు తీరని లోటని అధికారులు పేర్కొన్నారు పరమేశ్వర్ మృతి పట్ల జిల్లా ఉన్నతాధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఇతర పోలీస్ అధికారులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని ప్రార్థించారు.

# డిసెంబర్ 6 న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం కు హెలికాప్టర్ తో పుష్పాభిషేకం వాల్ పోస్టర్లు విడుదల

## మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సుందిళ్ళ సతీష్

**జన సముద్రం న్యూస్ నవంబర్ 20:**




హైదరాబాదులో అంబేద్కర్ వర్ధంతి కి సందర్భంగా హెలికాప్టర్ తో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం కు పుష్పాభిషేకం. ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ మాదిగ జేఏసీ తెలంగాణ ఉద్యమకారుల సంఘం, ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి సంఘం చైర్మన్ అయినా డాక్టర్ పిడమర్తి రవి వచ్చేనెల డిసెంబర్ 6 న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హెలికాప్టర్ తో పుష్ప అభిషేకం యొక్క వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ యొక్క ప్రోగ్రాంను పెద్ద మొత్తంలో విజయవంతం చేయవలసిందిగా మంచిర్యాల నుండి పెద్ద సంఖ్యలో వేలాది మంది తరలి రావలసిందిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సుందిళ్ళ సతీష్ పేర్కొన్నారు. ఎస్సీలకు ఇంటింటా సర్వే ఆధారంగా 20% జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ఘనంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ 58వ వారోత్సవాలు





**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.20)**
**జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం 58వ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంత్ రావ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,నాయకులు బట్టు రామచంద్రయ్య,గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,పిట్టల బాలరాజు,ఈరపాక నరసింహ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు, మెరుపులు, పెనగలూరు & పుల్లంపేట మండలాల్లో...!!

మొదటి పేజీ తరువాయి

**అన్నమయ్య జిల్ల ఇన్చార్జిన్ న్యూస్ నవంబర్ 19 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లాలో ఒక నియోజకవర్గంలో ఓట్లు వేసిన ప్రజలు రోగాలతో, యాక్సిడెంట్లతో , ఉపాధి లేక వారి జీవితాలు అల్లకల్లోలంగా దుర్భరంగా ఉంటే వాటిని పరిష్కారం చూపడం పోయి.. ఓట్లు వేయించుకున్న నాయకులు ప్రభుత్వ యంత్రాంగం పాలలో నీళ్ల లాగా, కలిసిమెలిసి తాము రాజకీయాల్లోకి వచ్చిందే అనుభవించడానికి ఓట్లు వేసిన ప్రజలకు తెలియదు అన్నట్లు గా కళ్ళు మూసుకుని పాలు తాగే పిల్లి లాగా వ్యవహరిస్తున్నారు.. ఇదంతా పై స్థాయి యంత్రంగానికి తెలిసినా కూడా ఈ చోద్యాన్ని మేము చూడడానికే పుట్టినట్టు ఒక ప్రేక్షకు పాత్ర వహిస్తున్నారు.... ఓట్లు వేసిన ప్రజానీకం మాకు ఇక ఎవరు దిక్కు.. ఆ ముక్కోటి ఈశ్వరుడు తప్ప ఎవరూ లేరు అని భావించి ఆ పరమశివుడిని ఏడుకోవడానికి నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న బాధలను చెప్పుకోవడానికి తండోపతండాలుగా అడవులు, కోనలకు పరుగులు తీస్తున్నారు...! నియోజకవర్గంలో ఒకటి చేస్తూ పై స్థాయి వారికి ఎంతో గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కళ్ళకు గంతలు కడుతున్నారు... వందమంది కౌరవులు ఒక కుటిల ఆలోచన గల శకుని మాటలు విని సర్వం కోల్పోయినట్టు, ఒక కుల నాయకుడు తన స్వలాభం కోసం ప్రజలు చేత ఎన్నుకోబడిన నాయకుడిని, నియోజకవర్గాని, సొంత పార్టీని తాకట్టు పెట్టేవాడు. అని తెలిసి కొణిదల పవన్ కళ్యాణ్ ఎటువంటి అర్హత లేని దమ్మిడికి పనికిరాని అలాంటి నాయకులను పాలు పోసి పెంచి పోషిస్తున్నారు,( భూకబ్జాలు, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం) అని సొంత వర్గ ప్రజలు వాపోతున్నారు...!! దొంగలంతా పార్టీలకు అతీతంగా ఒకచోట చేరి నియోజకవర్గ మొత్తం దోపిడీ చేసేస్తున్న ఏమి ఎరగనట్టు పై స్థాయి నాయకులు అలా చూస్తూ ఉండడం ప్రజలను కలచి వేస్తున్న విషయం అంటూ మేధావులు రాజకీయ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు...!అసలు ఈ రాష్ట్రంలో మమ్మల్ని పట్టించుకునె నాథుడు ఎవరన్నా ఉన్నారా..?? అని కోటి ఆశలతో ప్రజలు ఎదురుచూస్తున్నారు..! రైల్వే కోడూరు నియోజకవర్గం. అధికారం అందుకున్న వాళ్లు ధనం చూపించి మహిళా అధికారులను లోబర్చుకుంటున్నారు. లో బరుచుకున్న తర్వాత వారిని ఒక రబ్బర్ స్టాంపు గా వాడుకుంటూ దొడ్డి దారిన ప్రభుత్వ పనులు వారిచేతనే చేతికి మట్టి అంటకుండా చేయించుకుంటున్నారు.... ఎవరన్నా నిలదీస్తే మళ్లీ సొంత లెటర్ ప్యాడ్ మీద ఎంక్వయిరీ చేయమని అర్జీ పెట్టి అధికారం ధన బలంతో క్లీన్ చిట్ తీసుకుంటున్నారు. వీరి ఉచ్చులో ఎంతోమంది ఆడవారు వాళ్ళు చెప్పే పనులు చేయలేక ఎంతో దారుణమైన జీవితాన్ని గడుపుతున్నారు...!! జిల్లా అభివృద్ధి గురించి జిల్లా అభివృద్ధి గురించి గురించి ఎలక్షన్ ముందు ఎంతో గొప్పగా చెప్పిన త్రిమూర్తులు నారా చంద్రబాబు నాయుడు , కొనిదెల పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ బాబు, కూడా కోడూరు నియోజకవర్గంలోని ఒక పంచాయతీలో దళితలకు జరిగిన అన్యాయం గురించి పట్టించుకునే నాథుడే లేడు ఈరోజు వారిని మభ్యపెట్టేందుకు ఇప్పటికి కూడా రెవిన్యూ అధికారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు ఆ ప్రాంతంలోని అగ్రకులస్తుడు పక్క భూములు కూడా పూర్తిగా ఆక్రమించి కంచి వేసినా కబ్జా చేసినా కూడా అధికారులు సోదించేస్తున్నారు. దీన్నిబట్టి చూస్తే వారికి కూడా ఈ క్రియలు సమ్మతం గానే ఉన్నాయి. రైల్వే కోడూరు ప్రాంతం అసలు ఈ రాష్ట్రానికి సంబంధించిందనిగా ఏ ఒక్కరూ భావించట్లేదు. ఇక్కడి ప్రజల బతుకులు బీహార్ వాసుల కంటే చాలా దారుణంగా ఉన్నాయని, ఈ యంత్రాంగం దృష్టికి తీసుకుని వెళ్లాల్సిన వ్యక్తులు ప్రలోభాలకు లోనై సరసాల కల్లాపాలలో మునిగి తేలుతున్నారు. అంటూ నియోజకవర్గ కూటమి కార్యకర్తలు, టిడిపికి ప్రాణాన్ని అడ్డుపెట్టి అభిమానులు, గెలుపు కోసం రక్తాన్ని ధారబోసి జన సైనికులు రౌడీషీటర్ల గాను కేసులు పెట్టించుకున్న చోటామోటా నాయకులు గాద వర్ణాతీతంగా మారిందంటూ అక్కడక్కడ చెప్పుకుంటూ గుసగుసలు పడడం గమనార్హం..! అంతేకాక మీరు చేస్తున్న చిలిపి చేష్టాలు వల్ల పార్టీని నమ్ముకుని వీరత్వం

చాటి చెబుతూ మేము వీళ్ళు చేస్తున్న పనులకు సిగ్గుతో.. తలదించుకుంటూ.. తెలుగుదేశం జనసేన వీర సైనికులం అని ధైర్యంగా చెప్పలేని స్థితిలో ఉన్నాము, అంటూ అభిమానులు కార్యకర్తలు ప్రజలు చెప్పుకొస్తున్నారు..

# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

మొదటి పేజీ తరువాయి




క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని, దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. విజన్ తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని, కష్టపడకుండా విజయం రాదని ఆమె స్పష్టం చేశారు.

2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. ఆమె కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని, వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని నారా భువనేశ్వరి సూచించారు. ఆటపాటతో పాటు కెరీర్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. చంద్రబాబు గారు చిన్నతనంలో ఆరు కిలోమీటర్లు నడిచి స్కూల్ కు వెళ్లేవారని, తనకు తల్లిదండ్రులే స్ఫూర్తి అని, చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మి ఆ తర్వాత చదువుకునేవారని తెలిపారు.ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా తమ శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారని, వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక భాద్యత నేర్పించి, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. తన చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేదని, ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌కు తన అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకమన్నారు. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయని, టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారని తెలిపారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమని, చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలని అన్నారు. పిల్లల ఆసక్తిని గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంలో తమ మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణి స్వయంగా చూసుకుంటుందని, అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నానని నారా భువనేశ్వరి తెలిపారు.

## తిరుచానూరు ఆలయాన్ని సందర్శించిన

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటి పేజీ తరువాయి

తిరుచానూరు: తిరుమల పర్యటనకు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం.. ఘనస్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఐ-బొమ్మ రవి తొలిరోజు కస్టడీ.. బ్యాంక్ లావాదేవీలపై ఆరా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఐ-బొమ్మ కేసులో అరెస్టయిన ఇమంది రవి మొదటి రోజు కస్టడీ ముగిసింది. ఆరు గంటలపాటు సీసీఎస్ పోలీసులు ప్రశ్నించారు. అతడి బ్యాంక్ లావాదేవీలపై ఆరా తీశారు. నెట్‌వర్క్, ఇంటర్నెట్ సోర్స్‌లపై విచారించారు. రవిపై ఫారెనర్స్ యాక్ట్ సెక్షన్‌ను కూడా జోడించారు. ఎన్ఆర్ఈ, క్రిప్టో కరెన్సీ, వ్యాలెట్లు, బ్యాంక్ ఖాతాలపై విచారణ చేశారు. వెబ్‌సైట్, ఐపీ అడ్రస్ సర్వర్లపైనా దృష్టి పెట్టారు. ఐబొమ్మ వెబ్‌సైట్ నడిపేందుకు రవి పలు ఐపీ అడ్రస్‌లు మార్చినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే పలు కీలక ఆధారాలు రాబట్టిన పోలీసులు.. అతడిని మరో నాలుగు రోజుల పాటు విచారించనున్నారు.

# 'మేధావి' ఉగ్రవాదులు మరింత ప్రమాదకరం: 'సుప్రీం'లో పోలీసుల వాదన

మొదటి పేజీ తరువాయి

మేధావులు ఉగ్రవాదులుగా మారితే.. క్షేత్రస్థాయిలోని వారికన్నా మరింత ప్రమాదకరంగా తయారవుతారని దిల్లీ పోలీసులు సుప్రీం కోర్టులో వాదించారు. డాక్టర్లు, ఇంజినీర్లు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం ఇప్పుడు ఓ ట్రెండ్‌గా మారిందన్నారు. దిల్లీలో 2020లో జరిగిన అల్లర్లకు సంబంధించి నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితరుల బెయిల్ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వారికి బెయిల్ ఇవ్వొద్దని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్.వి.అంజరియాలతో కూడిన 'సుప్రీం' ధర్మాసనాన్ని కోరారు.

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌరసత్వ పట్టిక (ఎన్ఆర్సీ)లకు వ్యతిరేకంగా 2020లో దిల్లీలో జరిగిన నిరసనలు హింసాత్మకం కావడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లకు సూత్రధారులుగా పేర్కొంటూ ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్, గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్, రహమాన్ తదితరులపై ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద, అప్పటి ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి ఐదేళ్లుగా నిర్బంధంలో ఉంచిన సంగతి తెలిసిందే.

నిందితుల వల్లే ఈ కేసులో జాప్యం జరిగిందని, దీన్ని వారు తమకు అనుకూలంగా మలుచుకోలేరని దిల్లీ పోలీసుల తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు 'సుప్రీం' ధర్మాసనం ఎదుట వాదించారు. 'సీఏఏ'కు వ్యతిరేకంగా ఇమామ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని ఆరోపిస్తూ.. సంబంధిత వీడియోలను చూపించారు. ఇమామ్ ఓ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అని పేర్కొంటూ.. "ఈ రోజుల్లో ఓ ట్రెండ్ నడుస్తోంది. వైద్యులు, ఇంజినీర్లు తమ పనులు చేయడం లేదు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు" అని వ్యాఖ్యానించారు.

"ఇవి సాధారణ నిరసనలు కావు. హింసతో కూడుకున్నవి. అంతర్జాతీయ మీడియాలో కవరేజీ కోసం.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనను వాడుకున్నారు. ఆందోళనల మాటున ప్రభుత్వాన్ని మార్చడమే వారి అంతిమ ఉద్దేశం. ఆర్థిక విధ్వంసం, దేశవ్యాప్తంగా గందరగోళాన్ని సృష్టించడమే వారి లక్ష్యం. మేధావులు అని అనిపించుకునే వాళ్లు క్షేత్రస్థాయి ఉగ్రవాదుల కన్నా ప్రమాదకరమైనవారు" అని రాజు అన్నారు. బుధవారం సైతం ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. ఇది కేవలం సీఏఏకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం కాదని, సమాజాన్ని మత ప్రాతిపదికన విభజించే ప్రయత్నమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు.

# టీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి.. ఇప్పుడు రేవంత్ ఏం చేస్తారో?: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%) ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతించిన నేపథ్యంలో ఇప్పుడు కాంగ్రెస్ ఏం చెబుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. "భాజపా, భారత రాష్ట్ర సమితి ఒకటే అని విమర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడేం సమాధానం చెబుతారు? ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వొద్దనే సీఎం కోరుకున్నారు. అవినీతిపరుల ఆస్తులు జప్తు చేస్తానని గతంలో ఆయన అన్నారు. ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చారు కదా.. సీఎం ఏం చేస్తారో చూడాలి." అని బండి సంజయ్ అన్నారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ రూ.కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లతో భద్రతా బలగాలు పెద్ద విజయం సాధించాయి: ఏపీ డీజీపీ

మొదటి పేజీ తరువాయి

రంపచోడవరం: రాష్ట్రం, దేశంలో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోందని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా అన్నారు. ఇటీవల మావోయిస్టుల ఎన్‌కౌంటర్ జరిగిన నేపథ్యంలో రంపచోడవరంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు.

"మారేడుమిల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లతో భద్రతా బలగాలు పెద్ద విజయం సాధించాయి. హిడ్మా మద్వి, టెక్ శంకర్ సహా 13 మంది మావోయిస్టులు మృతిచెందారు. రాష్ట్రంలో 50 మంది వరకు మావోయిస్టులను అరెస్ట్ చేశాం. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా తీర్చిదిద్దుతాం. భద్రతా బలగాలు సాధించిన విజయానికి వారిని అభినందిస్తున్నా" అని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా అన్నారు.

# తక్షణ అఫిడవిట్ కోరుతూ.. కడియం, దానంకు స్పీకర్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై వివరణ కోరుతూ.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ మరోసారి నోటీసులు ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా.. సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ కొనసాగుతోంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం మరింత గడువు కావాలని స్పీకర్‌ను కోరారు. ఇవాళ్టితో 8 మంది ఎమ్మెల్యేలకు చెందిన పిటిషన్లపై విచారణ పూర్తి కానుండటంతో మిగతా ఇద్దరికీ స్పీకర్ మరోసారి నోటీసులిచ్చారు. తన నోటీసులకు తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని అందులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయిన ఎమ్మెల్యేలకు సంబంధించి న్యాయసలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత స్పీకర్ తన నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. నాలుగువారాల్లోగా ఈ కేసులో నిర్ణయం ప్రకటించాల్సి ఉన్నందున సభాపతి విచారణను వేగవంతం చేశారు.

# మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన

**•జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్.**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్.20

మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మి నర్సింగ్ హెూం, జీవనజ్యోతి హాస్పిటల్, ఆయూష్ హాస్పిటల్, ఆరోగ్య హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్బంగా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని సిజేరియన్ చేయాల్సిన పరిస్థితులు వున్నప్పుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలు చేయాలని నిబంధనలను ఉల్లగించి ఎవరైనా చేసినట్లైతే వారి రిజిస్ట్రేషన్ కాన్సెల్ చేసేందుకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల వారు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి సి పి ఎన్ డి పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని, స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు.

నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, ఎంటిపి చట్టం ప్రకారం నమోదు చేసుకున్న ఆసుపత్రులు మాత్రమే అబార్షన్ లు చేయాలని, నమోదు చేయని ఆసుపత్రుల లో గర్భవిచ్ఛిత్తి చేసినట్లైతే ఎంటిపి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని ఆయన పేర్కొన్నారు.

హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అందించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేరుకొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఈకార్యక్రమం లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శశి జ్యోస్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, నోడల్ అధికారి డాక్టర్ ప్రత్యూష, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు హెచ్ ఈ ఓ లోక్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కన్నీరు పెడితే ప్రభుత్వానికి మంచిది కాదు

**•ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉండాలి**
**•ఎ ఎం సి సుకిన సంతాజికి రైతు సంఘం నాయకులు వినతి పత్రం**
**•రైతు రక్షణ సమితి జిల్లా నాయకులు హింగే భాస్కర్ డిమాండ్ చేసారు**





ఎల్కతుర్తి 20 నవంబర్(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ ను హనుమకొండ జిల్లాలోని రైతు సంఘం నాయకులతో కలిసి గురువారం ఎల్కతుర్తి లోని ఐకెపి సెంటర్ ను రైతు సంఘం నాయకులు సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సంఘం నాయకులు రైతులతో కలిసి మాట్లాడారు రైతుల యొక్క కష్టాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత రెండు రోజుల నుంచి మార్కెట్లో వడ్ల కాంటాలు నడుస్తలేవని విషయం తెలుసుకున్న రైతు రక్షణ సమితి ఉమ్మడి హన్మకొండ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి వడ్లను తీసుకువచ్చిన రైతులకు అధికారులు ఇప్పటివరకు కూడా కాంట వేయక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.గత 15 రోజుల క్రితం మొంతా తుఫాన్ తో రైతులు ఆగమైపోయారని రైతులకు పూర్తిగా పంట నష్టం భారీగా జరిగిందని రైతు పక్షాన తెలిపారు రానున్న రోజులు రెండు మూడు రోజులలో మరో తుఫాన్ ప్రభావం మన తెలంగాణపై ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు గత తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టం జరిగింది అది మరవక ముందే ముందు తుఫాన్ హెచ్చరిక ఉన్నందువలన రైతు సోదరులను ప్రభుత్వం వెంటనే జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూసు కోవాల్సిందిగా రైతుల పక్షాన రైతు రక్షణ సమితి నాయకులు భాస్కర్ కోరారు. రైతు కన్నీరు పెడితే ప్రభుత్వానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు ప్రజా ప్రభుత్వం మని చెబుతున్న ప్రభుత్వం ప్రజల పక్షాన రైతుల పక్షాన చేరి రైతులను రైతు పండించిన పంటకు సకాలంలో కొనుగోలు చేసి రైతుల ఆదుకోవాలని వడ్లకు రావలసిన సొమ్ము బోనస్ తో సహా రైతులకు అందజేయాలని కోరారు సీసీఐ ద్వారా వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుకిన సంతాజికి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా ప్రభుత్వం చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరికెల కిషన్ రావు హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగేభాస్కర్ చోళ రామారావు లక్కర్స్ మధుకర్ సుకినే సుధాకర్ కోలే విజయ్ కుమార్ కోదారి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహెూత్సవాలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా
నవంబర్ 20





కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో (ఎల్ ఎం డి) నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహెూత్సవ వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ 21, 22 23 వ తేదీ ల్లో దేవాలయ ప్రతిష్టా మహెూత్సవ వేడుకలు , పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకలకు హాజరయ్యే సమస్త భక్తులు, అయ్యప్ప స్వాములకు ఏలాంటి అసౌకర్యం , ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఇట్టి దేవాలయ ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకల్లో పాల్గొని , శ్రీఅయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# సమన్వయంతో పని చేసి పనులు పూర్తి చేయాలి

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 20)

అభివృద్ధి పనులకు స్థలాలు గుర్తించాలి
నిర్ణీత గడువులోగా అందుబాటులోకి తీసుకురావాలి
ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల పురోగతి ఇతర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష
హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ నీటిపారుదల విద్యుత్ రహదారులు భవనాలు పంచాయితీ రాజ్ గృహనిర్మాణ మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు
లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి సరఫరాలో ఇబ్బందులు దూరం చేసేందుకు వేములవాడ నియోజకవర్గానికి 220/11 133/11 ఒక్కొకటి 33/11 (11) సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని విప్ వెల్లడించారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు.



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్ 20

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి మా పాఠశాలలో ప్రతినిత్యం పిల్లలను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ
వారి మాట, పాటలతో పిల్లలను చైతన్య పరుస్తున్నారని అభినందించారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు%డ%కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు%డ%గాయకడు దరిపెల్లి మురళి, సభ్యులు గంధం సుమన్, గాయకుడు పొట్టాల శివ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

**•అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు**

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.20)





జనసముద్రం న్యూస్ భువనగిరి పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అవినీతిపై గత ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం నిర్వహించు పండుగల ఖర్చులు మరియు వివిధ ప్రజల సౌకర్యాల నిమిత్తం చేసే ఖర్చులను ఉదాహరణకు 10 లక్షలతో చేసిన పనులను ఈరోజు నాలుగు ఇంతలు అనగా 40 లక్షల వరకు జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయడం జరుగుతుంది.ప్రజలు చెల్లించే టాక్స్ రూపంలో వచ్చిన జనరల్ ఫండ్ ను ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జీతాలకు మరియు ప్రజలకు అత్యవసర ఇబ్బందులకు వినియోగించవలసిన ఫండ్ ను మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇష్టారాజ్యంగా వినియోగించడం జరుగుతుంది.అదేవిధంగా గతంలో మున్సిపల్ డంపింగ్ యార్డు డిఆర్సిసి సెంటర్లను మహిళ సాధికారిక మరియు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటంలో భాగంగా మహిళా సంఘాల వారిని గుర్తించి వారి ద్వారా డిఆర్సిసి కేంద్రం నిర్వహించడం జరిగేది కానీ,ఈరోజు కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఈ సెంటర్లను నిర్వహిస్తున్నారు.అదేవిధంగా అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద భువనగిరి పట్టణానికి 18 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది.వాటిని 35 వార్డుల అభివృద్ధి కోసం సమానంగా వినియోగించాలని గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకి వినతి పత్రం ఇచ్చి జరిగిన అవినీతిపై విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ తరపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్,బిడ్డికాడి భగత్,తాడూరి బిక్షపతి,నాయకులు కుశంగల రాజు,బర్రె రమేష్,తుమ్మల పాండు,బబ్లు,నువ్వుల సుధాకర్,నయిముద్దీన్,పెంట నితీష్,కంచనపల్లి నర్సింగరావు,రహీం,సుభాష్,అమీర్,బురాన్,వసీం,సత్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు

జనసముద్రం న్యూస్ నవంబర్ 20 చేవెళ్ళ నియోజకవర్గం ప్రతినిధి





జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా మంచిరేవులలోని తన ఇంటిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మర్యాదా పూర్వకంగా కలిసిన చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జ్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి ప్రవీణ్ , ఈ సందర్భంగా ఫ్రెండ్స తో కలవడం జరిగింది

# సుహృద్భావ వాతావరణం లో బాలల కేసుల విచారణ

**•జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 20




మహబూబాబాద్ జిల్లా లో 18 సంవత్సరాల వయసు కన్నా తక్కువ ఉన్న బాలలు ఏదేని నేరం చేసినట్లయితే వాటిని సాధారణ కోర్టులు కాకుండా జువెనైల్ జస్టిస్ బోర్డులు విచారణ జరిపిస్తాయని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. గురువారం ఉదయం న్యాయమూర్తి మహబూబాబాద్ బాలరక్ష భవన్ లో జువనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మహబూబాబాద్ లో జువనైల్ జస్టిస్ బోర్డు ఏర్పడని కారణంగా నేరానికి పాల్పడిన బాలలను వరంగల్ జువనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పరుస్తున్నారని, కానీ నేటి నుండి మహబూబాబాద్ లోనే ఇది అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్న బాలలు నేరానికి పాల్పడితే వారిని "బాల నేరస్తులు" అనకూడదని కేవలం చట్టంతో ఘర్షణ పడిన వారు గానే గుర్తించి సుహృద్భావ వాతావరణంలో అటువంటి కేసులను విచారించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం జువనైల్ జస్టిస్ బోర్డు ముందు 66 కేసులు ఉన్నాయని ప్రతి గురువారం మహబూబాబాద్ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఏ. కృష్ణ తేజ్ ఆధ్వర్యంలో ఈ కేసుల విచారణ జరగనున్నదని న్యాయమూర్తి తెలిపారు. జువనైల్ జస్టిస్ బోర్డ్ ముందుకి తీసుకురాబడిన బాలలు ఎవరైనా న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేనప్పుడు వారికి ఉచిత న్యాయసహాయం అందిస్తామని న్యాయమూర్తి తెలిపారు. దీని నిమిత్తమై ఒక న్యాయ సహాయ కేంద్రాన్ని కూడా న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ న్యాయ సహాయ కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన ఐదుగురు న్యాయవాదులు ప్రతినెలా ఒకరు చొప్పున అందుబాటులో ఉంటారని వీరి సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, మరియు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ కృష్ణ తేజ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడబ్ల్యుసి చైర్పర్సన్ డాక్టర్. నాగవాణి, జేజేబి మెంబెర్ లలిత, సీనియర్ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, సూపరింటెండెంట్స్ అమరేందర్, పూస శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ, న్యాయ సహాయ న్యాయవాదులు, అడ్వకేట్స్, చైల్డ్ ప్రొటెక్షన్ కార్యాలయము కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, డిసిపిఓ కమలాకర్, సిడబ్ల్యుసి మెంబర్ డాక్టర్ డేవిడ్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ వీరన్న, నరేష్ మరియు ఆఫీస్ సిబ్బంది కోర్టు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

**•సిద్ధోజు కవిత, టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 20



మహబూబాబాద్ జిల్లా పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిద్ధోజు కవిత మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనుల ముంగిట్లోకి పాలన తెచ్చామని గొప్పలు చెప్పిన పాలకులు గిరిజన పిల్లలందరికీ నాణ్యమైన, సమానమైన విద్యను అందించడంలో వైఫల్యం చెందారని,గత పాలకుల పాలనా కాలంలో గిరిజన సంక్షేమ విద్యారంగం,ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైందని, సమస్యలను ప్రస్తుత పాలకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో మాదిరిగానే గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి.పండిట్లు పిఈటీల పోస్టులను అప్గ్రేడ్ చేసి,పదోన్నతులు ఇవ్వాలి.గత సంవత్సరం సీఆర్టీలు చేసిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి.ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి.తక్షణమే నివేదిక తెప్పించుకొని,పిఆర్సిని అమలు చేయాలి మొదలగు డిమాండ్లతో తేదీ 24 నవంబర్ 2025 న,తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ప్రదర్శనకు అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ ,రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం,జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్,మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి, మండల కమిటీ నాయకులు గునిగంటి శ్రీను,బానోత్ సరిరాం,వివిండి రఫీక్, దబ్బా నరేష్,ధనుంజయ్ నాయుడు,బానోత్ మంగీలాల్,సోమ రవి పాల్గొన్నారు.

## కార్తీక మాసం పురస్కరించుకొని లోక కళ్యాణార్థం హోమం యజ్ఞం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 20

మహబూబాబాద్ పట్టణంలో పాత బజార్ పూర్వం వందల సంవత్సరముల క్రితం మహిమాన్వితః హనుమాన్ దేవాలయం లో ప్రతి సంవత్సరం కార్తీక మాసం ప్రారంభం నుండి కార్తీక మాసం చివరి రోజు అమావాస్య వరకు 30 దినములు విశిష్ట పూజలు నిర్వహిస్తారు.ఆలయ అర్చకులు సందీప్ శర్మ దీనిలో భాగమై ప్రతిరోజు ఉదయం గణపతి హోమం రుద్ర హోమం మృత్యుంజయ హోమం, హనుమాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించుతారు. ఈ కార్యక్రమాలన్నీ మహబూబాబాద్ ప్రముఖ పారిశ్రామికవేత్త ఓం నారాయణ లోయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు . కార్తీక మాసం చివరి రోజు గురువారం రుద్ర హోమం తదనంతరం పూర్ణహుతి కార్యక్రమంలో ఓం నారాయణ ,లోయ మదన్ లోయ దంపతులు, కృష్ణ క్రాంత్ లోయ రాజేష్ గోగుల రాజు పాల్గొని లోకకళ్యాణార్థం పూర్ణాహుతి నిర్వహించినారు అలాగే కార్యక్రమం అనంతరం వికాస తరంగిణి మహబూబాబాద్ బాధ్యుల చే సుమారు 600 భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## సైనిక్ స్కూల్లో ఘనంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ప్రిన్సిపల్ వి.లింగయ్య**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నేడు సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ రుక్మాపూర్ లో నవంబర్ 14వ తేదీ నుండి 20వతేది అనగా నేటి వరకు రోజు ఒక కాంపిటీషన్ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. క్విజ్ వ్యాస రచన డ్రాయింగ్ స్టోరీ రైటింగ్ పోటీలను పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. నేడు ముగింపు సమావేశంలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ వి.లింగయ్య బహుమతులను ప్రధానం చేసారు. వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్, ప్రమోద్ రాజు, లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్, వేణు, మునిందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు మత్స్యకార్మిక

**రాష్ట్ర మహా సభల పోస్టరు ఆవిష్కరణ**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):



మత్స్య కారులు మత్స్య కార్మిక సంగము 4వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి
ఈ నెల 25,26,27 తేదీలలో జరిగే రాష్ట్ర మహా సభల పోస్టరును చొప్పదండి ముదిరాజ్ సంఘ భవనంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంగం అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ముదిరాజ్ సంగం అధ్యక్షులు గణవేణి లచ్చయ్య పిట్టల సంపత్ బినవేణి మల్లేశం ధారవేణి మల్లేశం పిట్టల అంజయ్య గణవేణి రాము పిట్టల నర్సయ్య పిట్టల కనుకయ్య యమ తిరుపతి పిట్టల లింగయ్య బినవేణి కనుకయ్య పిట్టల శంకరయ్య చీకట్ల రాజేశం చీకట్ల కనుకయ్య మంద అంజయ్య చిల్ల ఐలయ్య మంద నర్సయ్య మొదలగు వారు పాల్గొన్నారు

## ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొట్టిన కారు వ్యక్తి మృతి






జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 20 )
సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారిపై జక్కాపూర్ గ్రామ సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సిరిసిల్ల జిల్లా మండపల్లికి చెందిన ద్విచక్ర వాహనదారులు అక్కడికక్కడే మృతి చెందాడు ఎదురుగా వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి కుడివైపు వెళ్లి మరీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఈ విషాదం చోటు చేసుకుంది ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు వెనుక వస్తున్న ఒక వాహనంలోని డాష్ కెమెరాలో స్పష్టంగా రికార్డయ్యాయి.

## 80 లక్షల రూపాయలతో జెకె కాలనీలో పైప్ లైన్ పనులు ప్రారంభం..





మేడ్చల్ మల్కాజిగిరి 20 నవంబర్, జనసముద్రం న్యూస్
మల్కాజిగిరి నియోజకవర్గం, వినాయక నగర్ డివిజన్ పరిధిలోని జెకె కాలనీ వరద ముంపునకు గురి అవ్వడంతో అక్కడి ప్రజల విన్నపము మేరకు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సంబంధించిన అధికారులతో చర్చించి 80 లక్షల రూపాయల బుడ్జెట్ సంక్షన్ చేయించడంతో, గురువారం పైప్ లైన్ పనులను ప్రారంభించడం జరిగింది అని. ఈ పైపులైన్ వల్ల జెకె కాలనీ వాసులకు ఎంతో ఉపశయనం కలుగుతుంది అని కార్పొరేటర్ తెలిపారు.

## పాఠశాలకు గ్రీన్ బోర్డులు మరియు నోట్ పుస్తకాలు డొనేషన్ చేసిన కూచుకుళ్ళ ఫౌండేషన్.



జన సముద్రం న్యూస్ 20 నవంబర్ బిజినపల్లి మండలం
బిజినపల్లి మండల పరిధిలో కారు కొండ గ్రామంలో కూచుకుళ్ళ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సరిత గురువారం నాడు కారుకొండ పాఠశాలకు గ్రీన్ బోర్డులు మరియు విద్యార్థులకు నోటు పుస్తకాలు డొనేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. కూచుకుళ్ళ ఫౌండేషన్ వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరియు ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఇంద్రాణి, లావణ్య, చిన్నమ్మ విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కోర్టు ఆదేశాల మేరకు తిరిగి పదవీ బాధ్యతలు చేపట్టిన బయ్యారం పిఏసిఎస్ పాలకవర్గ కమిటీ...

**•సింగిల్ విండో చైర్మన్ గౌరవ మూల మధుకర్ రెడ్డి..**

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 20

మహాబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కోర్టు ఆదేశాల మేరకు చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తో పాటు డైరెక్టర్లు తిరిగి యధావిధిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బయ్యారం ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ గౌరవ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సహకార సంఘాలను రద్దు పరిచి స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ రాష్ట్ర సహకార శాఖ నిర్ణయం తీసుకుంది. అందులో భాగమే బయ్యారం సహకార సంఘాన్ని రద్దుపరిచి స్పెషల్ ఆఫీసర్ ని నియమించింది.దీన్ని ఆసరాగా చేసుకొని గడిచిన రెండు నెలలుగా





సామాజిక మాధ్యమాల్లో బయ్యారం పిఏసిఎస్ చైర్మన్ అవినీతికి పాల్పడి కోటానుకోట్ల రూపాయలు సంపాదించారని అందుకనే మండల సహకార సంఘం రద్దు పరిచారని కొంతమంది మూరు?లు నాపై తప్పుడు విష ప్రచారం చేస్తూ రాక్షశానందం పొందుతున్నారని వారు పేర్కొన్నారు. బయ్యారం పాలకవర్గ కమిటీ రద్దు కావడానికి డిసిఓ ఇచ్చిన నోటీసులో ప్రధానంగా తొమ్మిది అంశాలు ఉన్నాయని వాటిల్లో ఎక్కడ కూడా చైర్మన్ కు కానీ పాలకవర్గ కమిటీ వ్యక్తి గతంగా ఎక్కడ కూడా సంబంధం లేదని తెలిపారు. నిజ నిజాలు తెలుసుకోకుండా తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఇంకొకసారి ఇలాంటి ఆరోపణలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు ,సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి వేల్పుల శ్రీనివాస్ చెరుకుపల్లి నాగమ్మ నర్సయ్య , కసనబోయిన శ్రీనివాస్ తెల్లం బిక్షం గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటపతి, గట్ల గణేష్ బోర్డర్ రమేష్, బానోత్ సుధాకర్, పగడాల శ్రీను, తొట్టి కృష్ణ, తాడేబోయిన ప్రభాకర్,కందుకూరి ప్రదీప్, లింగన్న, రామనాథం,అర్జున్,చింత రమణమ్మ, సురేష్, వీరభద్రం, రవీందర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల ఆత్మనిర్బర్ పథకం అమలు పై జిల్లా స్థాయి కమిటీ సమావేశము

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్**

జగిత్యాల నవంబర్ 20 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్బర్ పథకం అమలు పై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశము స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వహించడం జరిగింది.ఇందులో ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర పథకం అమలు,మరియు లక్ష్య సాధనకై మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకు మేనేజర్లు సెన్సెస్ టౌన్స్ సంబంధించిన కోరుట్ల,మెట్పల్లి, జగిత్యాల్ అర్బన్ ఎంపీడీవోలు కృషి చేయాలని తద్వారా పట్టణాలలోని వీధి వ్యాపారులు వారి యొక్క వ్యాపార అభివృద్ధికై బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు తగు చర్యలు గైకొనాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ అధికారులకు సూచించారు. వీధి వ్యాపారులకు వారి యొక్క వ్యాపారాలకు అనుగుణంగా వెండింగ్ జోన్స్ పునర్ధించాలని అందులకు పోలీస్, టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో వెండింగ్ జోన్లను పునరుద్దించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం క్రింద అర్హులైన వీధి వ్యాపారులకు త్వరితగతిన లోన్లు ఇవ్వడానికి జిల్లాలోని బ్రాంచి మేనేజర్లకు తగు సూచనలు చేయాల్సిందిగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్ సూచనలు జారీ చేశారు.నిర్ణీత




సమయానికి టార్గెట్స్ పూర్తిచేయాలని మెప్మా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎఎస్పి వెంకటరమణ,మున్సిపల్ కమిషనర్లు రవీందర్,మోహన్, శ్రీనివాసరావు, మనోహర్,కోరుట్ల మెట్పల్లి జగిత్యాల అర్బన్ ఎంపీడీవోలు రామకృష్ణ,సురేష్,విజయలక్ష్మి, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ శశిధర్,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ప్రతినిధి ధీరజ్,మెప్మా డిఎంసి సునీత,టీఎంసీలు రజిత,శ్రీరామ్, శివకుమార్,సిఓ లు రాధ,శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మానుకోట మైలురాయి

**•డిసెంబర్ 3 జరిగే శ్రీకాంతాచారి వర్ధంతిలో ఉద్యమకారులు అశేషంగా పాల్గొని జయప్రదం చేయాలి..**

**•ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకొనుటకై టి యు జె ఎ సి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కళాకారులు ఏకం కావాలి**

**•టి యు జెఎసి చైర్మన్ సుల్తానా యాదగిరి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 19:



మహబూబాబాద్ జిల్లా లో

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మానుకోట ఉద్యమం ఒక మైలురాయిగా నిలిచిందని టి యు జేఏసీ చైర్మన్ సుల్తానా యాదగిరి అన్నారు..

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉన్న వంగ వెంకటరమణ స్వగృహంలో జరిగిన, అందెశ్రీ వర్ధంతి సభ, తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనంలో, సుల్తానా యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను కళాకారులను గుర్తించడంలో గత టీఆర్ఎస్ వైఫల్యం చెందింది అన్నారు. ఆకసి తోనే గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులుగా గద్దె దించామన్నారు తిరిగి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకొనుటకై కోదండరాం సార్ ఆధ్వర్యంలో టి యు జాక్ ఏర్పాటు చేశామన్నారు. కనుక టియు జాక్ జిల్లా కమిటీలను ఏర్పాటు చేసే నేపథ్యంలో మహబూబాబాద్ లో ఈ సమ్మేళనం ఏర్పాటుచేశామన్నారు . ఈ క్రమంలో మానుకోట జిల్లా టి యు జాక్ హడాహ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అడహాక్ కమిటీ కన్వీనర్ గా యాకాంతం ను కమిటీ సభ్యులుగా మెంగు వెంకన్న వేముల అయోధ్య రామయ్య, గుడి బోయిన వెంకటేశ్వర్లు, సామల నర్సన్న (ఉపాధ్యాయుడు )వెంకట రెడ్డి కూడిన ఆడహాక్ కమిటీ ఏర్పాటు చేశా మన్నారు టి యు జె ఎ సి ఆధ్వర్యంలో అనుముల రవీందర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులకు అన్యాయం చేసిందన్నారు. కనుక గద్దె దించడం.జరిగింది అన్నారు కళాకారుల కన్వీనర్ గా మచ్చ వీరన్న ఎన్నుకున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోత్కూరి మల్లేశం పక్రుద్దీన్ గాజుల యాదగిరి, కాజీపేట జయక్రిష్ణ రాజయ్య పాల్గొన్నారు, కార్య క్రమంలో కళాకారులు కొమ్ము రమ కాజీపేట జాఫర్, దంతాల నారాయణ పాషా వెంకట్రావు పాల్గొన్నారు వరంగల్ జిల్లా నాయకులు లలితక్క జాఫర్, సింగర్ లలిత రవితేజ పాల్గొన్నారు

# ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి ,

**మంచిర్యాల జిల్లా (అదనపు) కలెక్టర్ చంద్రయ్య**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20:



ఖరీఫ్ వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మంచిర్యాల జిల్లా( అదనపు) కలెక్టర్ చంద్రయ్య రైతులకు సూచించారు.జైపూర్ మండలం టేకుమట్లలో స్థానిక మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, రైతులతో కలిసి డిసిఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ గ్రేడు ఎ రకానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు.సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు.రైతులు తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.ఇటీవల జరిగిన కొనుగోలు కేంద్రాల్లోని అక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్త వహించాలని మండల వ్యవసాయ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సత్యనారాయణ, రిజిస్టర్ సందీప్ కుమార్, ఏ ఈ ఓ ప్రణీత, సెంటర్ ఇన్చార్జి బల్ల రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వారి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ రివ్యూ





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 20

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో
రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు జరిగిన నేర పరిణామాలపై రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగానేర గణాంకాలు,ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి,శాంతి భద్రతా చర్యలు,మహిళలు %ూ% శిశువుల భద్రత,సైబర్ నేరాల అదుపు కోసం చేపడుతున్న చర్యలు పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు.మహబూబాబాద్ జిల్లా తరఫున జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ సమావేశంలో పాల్గొని,జిల్లా నేర ధోరణులు,పెండింగ్ కేసుల స్థితి,ముఖ్య విచారణల పురోగతి,నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీ కి సమర్పించారు.
డీజీపీ సమావేశంలో మాట్లాడుతూ అన్ని జిల్లాల దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు స్పీడీ జస్టిస్ అందించేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రజల భద్రత మరియు నేర నియంత్రణలో రాజీ లేనితనంతో పనిచేస్తూ, జిల్లాలో ఎలాంటి నేరాలకు అవకాశం ఇవ్వకుండా క్రమశిక్షణాత్మక చర్యలు కొనసాగుతున్నాయి" అని తెలిపారు.
ఈ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటువెర్టికల్ డీఎస్పీ మోహన్,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై రాష్ట్ర స్థాయి అధికారి తనిఖీ

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20:



జైపూర్ మండలం ఇందారంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను రాష్ట్రస్థాయి అధికారి జేజిఎం (పి) హెచ్ యు డి సి ఓ జనార్ధన్ హైదరాబాదు నుండి వచ్చి తనిఖీ చేశారు. స్థానిక పంచాయతీలో మంచిర్యాల జిల్లా అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణాలను ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి సకాలంలో పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బన్సీలాల్, ఏఈ కాంక్ష,కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు

# బెడ్ ఫోమ్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నవంబర్.20)






జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ శివారు పరిధిలోని ఓ బెడ్ ఫోమ్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.అవుషాపూర్ గ్రామ పరిధిలోని కెపాల్ వద్ద వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉన్న పరుపులు,సోఫా సెట్ లకు సంబంధించిన బెడ్ ఫోమ్ తయారీ గోదాంలో ఉదయం 10 గంటల ప్రాంతంలో ఒకసారిగా మంటలు చెలరేగాయి.దట్టమైన పొగతో ఆకాశమంత ఆవరించింది.ప్రమాదాన్ని గమనించిన స్థానిక యువకులు పోలీసులకు,అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది,సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజిన్ లతో మంటలను ఆర్పారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గోడౌన్ లో ఉన్న సుమారు యాభై లక్షల పరుపులకు సంబంధించిన మెటీరియల్ కాలిపోయినట్లు కంపిని యజమాని తెలియజేశారు.మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి.గోడౌన్ లోని మెటీరియల్ మొత్తం కాలి బూడిద అయ్యాయి.

# కవ్వాల్ పులుల అభయారణ్యంలో మళ్ళీ అక్రమంగా ఇసుక దందా

**•కారం శ్రీనివాస్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని అంటున్న పర్యావరణ ప్రేమికులు**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 20

మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా నిరంతరాయంగా, ఎలాంటి భయం లేకుండా సాగుతోంది. ఒకరో ఇద్దరో కాదు, రోజుకు10 నుంచి 20 ట్రాక్టర్లు ఇసుకను నదీ పరీవాహక ప్రాంతాల నుంచి దర్జాగా తరలిస్తున్నా, స్థానిక అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వక మౌనం పలు అనుమానాలకు తావిస్తోంది. కళ్ల ముందు ఇంత దారుణం జరుగుతున్నా.. చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారుల చేతివాటం ఉందా? అనే ప్రశ్నలు ఇప్పుడు తీవ్రచర్చనీయాంశమయ్యాయి. ?నిబంధనలు గాలికే... అక్రమార్కులకు రాజమార్గం సాధారణంగా, కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో అటవీ సంపద, పర్యావరణ సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ, ఇక్కడ అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా నిస్సిగ్గుగా కొనసాగుతున్నాయి. ఈ దందాపై అటవీ శాఖ, రెవెన్యూ, పోలీస్, ఎంపీడీవో అధికారులు నిఘా ఉంచాల్సిన బాధ్యత ఉన్నా, వారంతా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లను ప్రశ్నించగా, వారు "మాకు రెవెన్యూ, మైనింగ్, ఫారెస్ట్ , పోలీస్, అధికారుల. అనుమతి ఉంది" అంటూ చెప్పే సమాధానాలు, ఈ మాఫియాకు అధికారిక బలం అండదండలు ఉన్నాయనే వాదనకు చేకూరుస్తున్నాయి. కేవలం 'ఇందిరమ్మ ఇళ్లు' అనే సాకు వెనుక, లక్షలాది రూపాయల వాణిజ్య దందా నడుస్తోందని స్థానికులు తేల్చి చెబుతున్నారు.








## నంబర్ లేని ట్రాక్టర్లు: ప్రజల ప్రాణాలకు ముప్పు ఈ అక్రమ రవాణాలో పాల్గొంటున్న అనేక ట్రాక్టర్లకు

రిజిస్ట్రేషన్ నంబర్లు (నంబర్ ప్లేట్లు) లేకపోవడం మరింత తీవ్రమైన విషయం. చట్ట ప్రకారం రోడ్లపై తిరగడానికి అనర్హమైన ఈ వాహనాలను అధికారులు ఎందుకు అనుమతిస్తున్నారు? కేవలం లాభాపేక్షతో ఇసుక నింపుకున్న ట్రాక్టర్లు, పట్టుబడతామనే భయంతో మితిమీరిన వేగంతో దూసుకుపోతున్నాయి. ఒకవేళ ఈ సంబర్ లేని ట్రాక్టర్లు ప్రమాదం సృష్టించి, ఎవరినైనా ఢీకొని పారిపోతే, ఆ వాహనాన్ని, యజమానిని గుర్తించేదెలా? రోడ్డు భద్రతకు, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ వ్యవహారంపై అధికారులు ఉదాసీనంగా ఉండటం దారుణం. "మాఫియా నుంచి లంచాలు తీసుకుని, ఈ అక్రమార్కులకు అధికారులు లైసెన్స్ ఇచ్చారా?" అని జన్నారం ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఆధారాలు ఉన్నా.. చర్యలు శూన్యం

ఈ అక్రమ రవాణాకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, లాటిట్యూడ్ వివరాలు, వాహనాల వివరాలు (కొన్నింటికి నంబర్లు లేకున్నా) ప్రతి ఒక్క అధికారికి పంపినట్లు సమాచారం. ఇంత పక్కా ఆధారాలు సమర్పించినా, కనీసం ఒక్క ట్రాక్టర్ను
కూడా సీజ్ చేయకపోవడం, ఒక్క అధికారిపైనా విచారణ మొదలు పెట్టకపోవడం వెనుక 'అదృశ్య ఏదో పనిచేస్తుందనే అనుమానాలు బలపడుతున్నాయి. శక్తి:
తక్షణమే ప్రత్యేక కార్యాచరణ అవసరం జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని,
కేవలం జన్నారం మండలంలోని ట్రాక్టర్లను పిలిపించి, నంబర్ లేని వాహనాలను రోడ్లపై తిరగకుండా కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కేవలం మౌఖిక ఆదేశాలు కాకుండా, నంబర్ ప్లేట్లు లేని, అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ప్రతి వాహనంపై కఠిన చర్యలు తీసుకోవాలి. అభయారణ్య సంపదను, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ దందాకు అడ్డుకట్ట వేయడంలో స్థానిక అధికారులు విఫలమైతే, వారిపైనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, పర్యావరణ పరిరక్షకులు డిమాండ్ చేస్తున్నారు.

కారం శ్రీనివాస్

గతంలో ఇక్కడ ఇందన్ పెల్లి ఎఫ్ ఆర్ వో గా పనిచేసిన కారం శ్రీనివాస్ అధికారిని స్థానిక గ్రామ ప్రజలు గుర్తు చేశారు. కారం శ్రీనివాస్ 9 నెలలు రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన సమయంలో అక్రమ ఇసుక దందా చేసేవారిలో గుండెల్లో గుబులు పుట్టించే వాడని ఇప్పుడు అలాంటి అధికారులు లేకపోవడం వలన మళ్లీ అక్రమ ఇసుక దందా ప్రారంభమైందని స్థానిక రేంజ్ పరిధిలోని ప్రజలు నాయకులు అంటున్నారు సరైన అధికారులు లేకపోవడం వల్లనే విచ్చలవిడిగా ఇసుక స్మగ్లింగ్ విచ్చలవిడిగా పునః ప్రారంభం అయిందని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సరైన ఫారెస్ట్ మైనింగ్ రెవెన్యూ పోలీస్ సంస్థలలో అధికారులు నియమించి భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని జన్నారం మండల ప్రజలు కోరుతున్నారు.

# ముక్కోటి ఏకాదశి మహోత్సవాల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

**•జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

జనసముద్రం న్యూస్ నవంబర్: 20
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





గురువారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ దేవస్థానం రెవెన్యూ పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు తెప్పోత్సవము ఉత్తర ద్వారా దర్శనం బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని భక్తులకు ఇబ్బందులు కలగకుండా నామమాత్రపు ధరలతో సౌకర్యాలు కల్పించే విధంగా లాడ్జి హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్కు సూచించారు
ఆలయ పరిసరాల్లో సీసీ టీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు భద్రాచలం దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు భద్రాచలం పట్టణంలో అలాగే పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ప్రతి సెక్టార్కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు భక్తులకు బస్సులు రైల్వే సమయాలను అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు
భద్రాచలం కరకట్ట తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం దగ్గర టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలని ప్రస్తుతం భక్తుల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్లు సరిపడా ఉండేలా చూసుకోవాలని అవసరమైతే ఐటిసి వారి సహకారంతో టెంపరరీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు ఏకాదశి కార్యక్రమాలతో పాటు భక్తులు దర్శనీయ స్థలాలకు వెళ్లే విధంగా అలాగే ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు బుజ్జి గొప్ప బెండలపాడు రథం గుట్ట పగిడేరు ప్రాంతాలను దర్శించే విధంగా ఏర్పాటు చేయాలని గిరిజన సాంప్రదాయ వంటకాలు వస్తువులు ప్రతిబింబించే విధంగా ఎస్ హెచ్ జి మహిళలు ఆదివాసి గిరిజన మహిళలతో గోదావరి కరకట్టలపై స్టాల్స్ ఏర్పాటు చేసి సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు ప్రదర్శించేలా చూడాలని అన్నారు ఎక్సైజ్ శాఖ తరపున తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అయిపోయే వరకు భద్రాచలం తో మొదలుకొని ఏకపాక వరకు బార్ షాపులన్నీ బంద్ చేయాలని ఐటీసీ వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని గోదావరి బ్రిడ్జి పై సీట్ లైట్లు ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరం భక్తులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా చూసి జూట్ బ్యాగులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణంలో డస్ట్ బిన్ లు ఏర్పాట్లు చేయాలని అన్నారు ఈ సంవత్సరం గోదావరిలో బోటింగ్ పాయింట్ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచి గజ ఈతగాళ్లను సిద్ధం చేసి పర్యాటకులు నామమాత్రం రుసుముతో గోదావరిలో విహరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు భక్తులకు సరిపడా ప్రసాదం కౌంటర్లు లడ్డు కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని యాత్రికులు చిన్న పిల్లలు తప్పిపోయిన సమాచారం అందించడానికి ప్రధానమైన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు
ఈ సమావేశంలోజిల్లా ఐటీడీఏ పీవోబి రాహుల్ సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన దేవస్థానం ఈ ఓ దామోదర్ రావు కొత్తగూడెం ఆర్డీవో మధు డీఎస్పీ పాల్వంచ సతీష్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయం సమానత్వం కోసం సిపిఐ నిరంతర పోరాటాలు



**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి**

జనసముద్రం న్యూస్ నవంబర్ 21 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం
రిపోర్టర్ అలవాల రవి

దేశంలోని అట్టడుగు వర్గాలకు న్యాయం సమానత్వం కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. గద్వాలలో ప్రారంభమైన ప్రచార జాత హుజూర్ నగర్ చేరుకున్న సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అధికారం లేకున్నా 100 సంవత్సరాలు ప్రజా ఉద్యమాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు.కమ్యూనిస్టులు అందరూ ఒక పార్టీగా ఏర్పడి, లౌకిక భావజాలం ఉన్న పార్టీలన్నీ ఐక్యంగా బిజెపిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ దేశాలు మూడో ప్రపంచ దేశాలతో రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ప్రపంచంలో దేశంలో సమర్థవంతంగా నడుస్తున్నాయి కమ్యూనిస్టు ప్రభుత్వాలే అని, ప్రజా సమస్యల పరిష్కారంలో అవి సమర్థవంతంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు.బీహార్ ఎన్నికల్లో బిజెపి అనేక జిమ్మిక్కులు చేసినప్పటికీ అధికారం చేపట్టేందుకు స్థానాలు వచ్చాయి కానీ, ప్రజాబలం ప్రతిపక్షాలకే దక్కిందన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. నష్టాల్లో ఉన్నాయంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం, కార్పొరేట్ వ్యక్తులకు అప్పులు రద్దు చేయడం చేస్తూ పెట్టుబడిదారీ వర్గానికి న్యాయం చేస్తుందన్నారు. బిజెపి పార్టీ ప్రభుత్వం ప్రమాదకరమైందని దానిని లౌకిక శక్తులన్నీ ఐక్యమత్యంతో ఎదుర్కోవాలన్నారు.
పేదవాళ్ల మౌలిక సమస్యలు అట్లానే ఉన్నాయి

**- ఎమ్మెల్సీ నెలికంటి సత్యం,**

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయినప్పటికీ పేదవాళ్ల మౌలిక సమస్యలు అట్లానే ఉన్నాయని ఎమ్మెల్సీ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెలికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ అన్నారు. బిజెపి కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కొన్ని వర్గాల వద్దనే కేంద్రీకృతమైందన్నారు. విద్య వైద్యం గృహవసతి లాంటి సమస్యలు పేదలు ఈనాటికి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం పైనే అనేక కుటుంబాల ఆధారపడ్డాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి అన్నారు. పౌర హక్కులు అందుబాటులో ఉండడం లేదని, నియంతృత్వ విధానాలతో ప్రభుత్వాలు నడుస్తున్నాయని సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.సిపిఐ ఏర్పాటు నుండి ప్రజా సమస్యలే లక్ష్యంగా ఉద్యమిస్తున్నామని ఆనాటి వారసత్వాన్ని ఈనాటి ప్రజలు నిలబెట్టాలన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభతో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు ఒక ప్రేరణ కలిగించేలా బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మొదట ప్రచార జాతకు జాతీయ మహిళా సమాఖ్య, సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బోనాలతో ఘనస్వాగతం పలికారు.కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బండరాళ్లు కొట్టి జీవించే తురక కాశ కులస్తులు

(జన సముద్రం న్యూస్ 20 నవంబర్ 2025)



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నివసించే తురక కాశ కులస్తులు గుట్టలల్లో బండరాళ్లు కొట్టి పొట్టకూటి కోసం నానా ఇబ్బందులు పడుతూ చదువు నోచుకోని కష్ట జీవులు ఎక్కడ బండలు ఉంటే అక్కడే బండరాళ్లు కొడుతూ ఇన్నాళ్లు జీవించిన తుర్కకాశలు కొన్ని సంవత్సరాల నుండి స్థిరనివాసాలు చేసుకుని గ్రామాలకు దూరంగా ఉంటున్నారు తెలంగాణ రాష్ట్రం అంతట దాదాపుగా లక్షల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు తమ కులాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని ఎదురుచూస్తున్నారు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ స్పందించి తురక కాశ కమ్యూనిటీకి కొంత బడ్జెట్ కేటాయించి బండ రాళ్లు కటింగ్ చేసే గ్రైండర్ మిషన్లు జనరేటర్లు కంప్రెసర్ ట్రాక్టర్లు సహాయం చేసి ఆదుకోవాలి ఎక్కడ బండరాళ్లు ఉంటే అక్కడ ప్రభుత్వ భూములలో ఎక్కడైనా కానీ అటవీ శాఖ వారితో మాట్లాడి బండలు కొట్టుకునే హక్కు కల్పించాలని తురక కాశా కుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కమిటి సభ్యులు అధ్యక్షులు షేక్ ఇమామ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఉపాధ్యక్షులు సయ్యద్ హస్సేన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సయ్యద్ అలీమ్ సయ్యద్ జహంగీర్ ఇన్చార్జి షేక్ కరీం ప్రభుత్వాన్ని విన్నవించడం జరిగింది.

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక

హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈనెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయనుంది. ఈనెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 12,733 పంచాయతీ, 1,12,288 వార్డుల్లో డిసెంబరు 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,నవంబర్, 21.2025

## బ్రెయిన్ స్ట్రోక్‌తో హోంగార్డు విజయ్ బాబు మృతి



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...

మధిరటౌన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న.. మడుపల్లికి చెందిన విజయ్ బాబు బ్రెయిన్ స్ట్రోక్‌తో ఈరోజు తెల్లవారుజామున కన్నుమూశారు.

మృదు స్వభావి, నిబద్ధత కలిగిన ఉద్యోగిగా పేరొందిన ఆయన మరణం సహెూద్యోగుల్లో, స్నేహితుల్లో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది..

## పది రోజుల్లో పనులను పూర్తి చేస్తాం: కాంగ్రెస్ శ్రేణులు..



మేడ్చల్ మల్కాజిగిరి, 20 నవంబర్: జనసముద్రం న్యూస్

మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కొండ నుండి ఇటీవల బండరాయి విరిగిపడడంతో ప్రధాన రోడ్ పై అంతరాయం ఏర్పడి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గత 15 రోజుల నుండి పనులు కొనసాగుతున్న ఇంకా పూర్తి కానందున గురువారం జిహెచ్ఎంసి, హైడ్రా అధికారులతో కలిసి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో 12 లక్షల రూపాయలతో పనులు వేగంగా జరుగుతున్నాయని పది రోజుల్లో పనులు పూర్తవుతాయని, ప్రజలకు రోడ్డు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాలప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఫరీద్, ముత్యం, యాదగిరి, పరమేష్ , హిల్ టాప్ సాయి, విక్కీ, శ్రీకాంత్ యాదవ్, హరి శంకర్, యాదగిరి, సంజీవ, తో పాటు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మో నుయ్యి,,, ప్రమాదపు గొయ్యి,,,

- ఆర్ డబ్ల్యూ ఎస్ , ఆర్ & బీ అధికారులారా,,, నిర్లక్ష్యం వీడరా
- వరుస ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా.



జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..

దెందుకూరు మరియు చిలుకూరు వెళ్ళే దారిలో యన్టీఆర్ విగ్రహం వద్ద ఆర్ డబ్ల్యూ ఎస్ వాటర్ పైప్ లైన్ పగిలిపోయి పెద్ద గుంట ఏర్పడ్డది అప్పుడప్పుడు గ్రామ పాలనా అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినా ఫలితం లేకపోయింది, దెందుకూరు చిలుకూరు ఆంధ్రా ప్రాంతాలను కలుపుకుని విజయవాడ వరకూ ఈ రోడ్డు ఉండటం వలన నిత్యం వందలాది వాహనాలు రవాణా మరియు ప్రయాణం సాగిస్తున్నాయి ఇక్కడ ఏర్పడిన పెద్ద గుంట వలన ఎన్నోసార్లు అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రజలు హాస్పిటల్ బాట పడుతున్నారు దెందుకూరు గ్రామ ప్రజలు వాహనదారులు పెద్ద ఎత్తున ఆందోళన చేసే పరిస్థితి దాపురించినందున ఇకనైనా పట్టీపట్టనట్లుగావ్యవహరిస్తున్న లిసంబంధిత అధికారులు నిద్రమత్తు వీడి ఈ రోడ్డు మీద ఏర్పడిన పెద్ద గుంటకు శాశ్వత పరిష్కారం చూపాలని దెందుకూరు గ్రామ ప్రజలు వాహనదారులు ప్రయాణీకులు తీవ్రంగా కోరుతున్నారు

## వేములవాడలో విషాదం
## బైపాస్ రోడ్డు కాలువలో పడి యువకుడు మృతి



జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 20)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం అర్ధరాత్రి వేళ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది పట్టణానికి చెందిన గోవింద్ అభినవ్ అనే యువకుడు బద్ది పోచమ్మ ఆలయ కార్మికుడు తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రెండవ బైపాస్ రహదారి పక్కనే ఉన్న మురికి కాలువలోకి దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు రాత్రి ఇంటికి వెళు న్న సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు.

ద్విచక్ర వాహనం నేరుగా మురికి కాలువలోకి పడిపోవడంతో అభినవ్‌కు తీవ్ర గాయాలై ప్రాణాలు కోల్పోయాడు ఈ సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులుnఅభినవ్ బంధువులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లిలో
## మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు స్పాట్ అడ్మిషన్స్.



జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 20

అల్లూరి జిల్లా చింత పల్లి 2025 -26 విద్య సంవత్సరానికి సంబంధించిన ప్రథమ సంవత్సర ప్రవేశాల కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి గారు ఒక ప్రకటనలో వివరించారు ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను తీసుకొని 22 .11. 2025. తేదీలోపు కళాశాలలో హాజరు కావలసినదిగా వివరించారు. సీట్లు ఖాళీగా ఉన్న గ్రూపులు బీకాం మరియు బిఎస్సి (జూలాజి, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్) గ్రూపులలో మాత్రమే సీట్లు ఖాళీగా ఉన్నవి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ వివరించారు.

ఇతర వివరాలకు ఈ ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను.
9493801827,8500406280.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 35వరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా పడాల రామారెడ్డి
## శ్రీమతి వీరయ్యమ్మ దంపతులు చేతులు మీదగా స్వాములుకి అన్నదానం




జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రి దుర్గారెడ్డి,నవంబర్:20

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.35వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కర్రి సత్తిరెడ్డి శ్రీమతి అనసూయ దంపతుల కుమారుడు పడాల రామారెడ్డి శ్రీమతి వీరయ్యమ్మ దంపతులు కుమారుడు సూరారెడ్డి(బరంపురం సూరిబాబు)శ్రీమతి కుసుమ దంపతులు వారి మనవడు రవికిరణ్ రెడ్డి శ్రీమతి శైలజ దంపతులు వారి మునిమనవలు1.సూర్య 2.శ్రీ భాస్కర్ మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

## కొలిచే వారికి కొండంత అండ... కుందుర్పమ్మ.

- భక్తుల పట్ల కొంగు బంగారంగా వెదజల్లుతున్న కుందుర్పమ్మ దేవత.
- అమావాస్య రోజు కార్తీక మాసం అమ్మవారికి ప్రత్యేక పూజలు.
- మెక్కు బడులును తీర్చుకొన్న భక్తాధులు, గ్రామస్తులు.





కుందుర్పి జనసముద్రం నవంబర్ 20,

మండల కేంద్రమైన కుందుర్పి లో వెలసిన కుందుర్పి గ్రామ దేవత అయిన కుందుర్పమ్మ ను భక్తులు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో కొలిచేవారికి కొండంత అండగా నిలిస్తుందినడంలో సందేహం లేదు. గురువారం కార్తీక మాసం చివరి రోజు ముగింపు అమావాస్య సందర్భంగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చే భక్తుల పట్ల కొంగు బంగారంగా వెరిజల్లుతుంది.ఆ గ్రామ దేవత కుందుర్పమ్మ అమ్మవారికి ఆదిశక్తి కి ఆలయంలో తొలత అమ్మవారికివివిధరకాలపూలమాలతోఅలంకరించారు . అమ్మవారికి విశేష పూజలను అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కుందుర్పమ్మ శక్తి శాలిని శాంతి స్వరూపిణి భక్తుల పాలిట వర ప్రదాయిని, మహిళలుకు సంతానం లేనివారికి సంతానం సౌభాగ్యం కల్పించే వరప్రదాయినిగా నిలిచిన కుందుర్పమ్మ.ఆ గ్రామ దేవత మూర్తికి భక్తాదులు, గ్రామస్తులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అలాంటి అలజడలు చోటు లేకుండా రామన్ చల్లగా శాంతి వారణం నెలకొనేలా అమ్మవారు చల్లగా జీవిస్తూ వుంది. అమ్మవారు గొప్ప మహిమాన్వితరాలు సత్యవంతురాలు . అమ్మవారిని ఎవరైనా అహంకారంతో హేళన చేసిన అలాంటి వారిని నడ్డి విరిచేలా వ్యవహరిస్తుంది. భక్తాతలు వారంలో మంగళవారం శుక్రవారం దినాలలో అమ్మవారి ప్రత్యేక పూజలు చేపడతారు. కుందుర్గమ్మ దేవత మూర్తి కుందుర్తి గిరిపైన స్వయంభుగా ఒక పెద్ద గుండెకు శిల అయ్యేలా వెలిసింది. ఆ దేవత సముద్ర భూమట్టానికి 3,9,99అడుగుల ఎత్తి పైన వెలుచడం విశేషంగా చెప్పవచ్చు. కొండ పైన,కొండ క్రింద రెండు ఆలయాలు వెలిసాయి. భక్తులకు కొండపైన అధిష్టించని వారు క్రింద ఆలయంలోనే పూజు చేస్తారు. వివాహం అయిన మహిళలు కు సంతాన ప్రాప్తి కలగక ఇబ్బంది పడేవారు,కుందుర్పి గిరిపైన వెలసిన అక్కాచెల్లెళ్ళు అనుసంధానంగా వెలసిన కొలనులో పుణ్య స్నానాలు ఆచరించి గంగ పూజ చేసినచో, అలాంటి వారికి సంతానం సౌభాగ్యం కలుగుతుంది, ఇటవలే కర్నాటక లోని చిక్కనాయక హళ్ళి వాసి సంతాన ప్రాప్తి కలగడంతో అమ్మ ఆలయం వద్ద అన్నదానం, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి భావాన్ని చాటుకున్నారు.2020లో కరోనా వ్యాధి గ్రామంలో 50మంది దాకా నిత్యం మృత్యువు వాత పఢేలా మరణ మృదంగం కొన సాగింది.ఈక్రమంలోనే రోజు ఒక గృహంలో ఇద్దరు లేదా ముగ్గురు తనువు చాలించి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.తద్వారా గ్రామంలో ఆదినం నుంచి మరణ మృదంగం మందుకు కొనసాగ కుండా నిలువరించిన జగత్ జైనని ఆదిశక్తి అమ్మవారుని, అమ్మవారు సత్యమూర్తి అని గ్రామస్తులు ప్రతి ఒక్కరు చేతులు జోడించి స్మరించుకొని శరణు శరణు కోరారు. తొలత దేవాలయంలో గణపతి పూజ, పంచామృతాభిషేకం, ఆకు పూజ, పుష్పాభి షేకం, కుంకుమార్చన, విశేష పూజలు చేపట్టారు. అమ్మవారికినైవేద్యము,ఒడిబియ్యంను సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తాదులు పాల్గొన్నారు.

## మాలయనూరులో నడియాడన పంచ పాండవులు.







- వెయ్యి ఏ అక్షరం పాండవులు చోళ రాజులు బంధం.
- హెంజెరు సామ్రాజ్యంలో ఈ ఆలయం కొనసాగినట్టు ఆధారాలు.
- కళ్యాణి చాళుక్యులు కాలంలో క్రీ. శ11 శతాబ్దంలో ఆలయ నిర్మితం.
- ఈశ్వర, దుర్గేశ్వర మహాదేశ్వర సూర్యదేవా, నామాలతో వెలసిన ఆనాటి దేవుళ్ళు.
- ఆనాటి రాజులు రాణి, లక్క దేవితో కలిసి ఆలయం నిర్మితం.
- కనుమరుగవుతున్న కళా సంపద ఒక్కరు మరుగు లిభళా... చాళుక్యులు కళ భళా..

కుందుర్పి నవంబర్ 20,జనసముద్రం న్యూస్:

అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం తాలూకా కుందుర్పి మండలంలోని మలయనూరు గ్రామంలో వెలిసిన ఘన చరిత్ర ఘనంగా కలదు. కానీ ప్రస్తుతం ఐదు లింగాల ఆలయాల స్థితి అత్యంత ధన నీయంగా నెలకొంది. ఫలితంగా మలయనూరు పంచలింగేశ్వర స్వామి ఆలయం మాటలకు అందని శిల్ప కళావైభవం నెలకొంది. ఆనాడు కళ్యాణి చాళు క్యులు ఈ శివుడికి ఎంతో అపారమైన భక్తితో నిర్మించిన ఆలయం మండల పరిధిలోని మలైనూరు గ్రామంలో వెలసిన రాజుల కాలం నాటి పంచలింగేశ్వర ఆలయంలో రాణి లక్క దేవితో కలిసి ఆలయాన్ని సుందరంగా నిర్మించినట్టు చరిత్ర ద్వారా తెలుస్తుంది.ఈ ఆలయం క్రీ, శ 11వ శతాబ్దంలో కళ్యాణ చాళుక్యులు రాజు మహా మండలేశ్వర, ఇరుకో దేవుడు నిర్మించినట్టు ఆలయంలోని శిలా శాసనాల ద్వారా చరిత్ర తెలుస్తోంది. పంచలింగాల ఆలయాన్ని చూసినవారు ఆశ్చర్యం చెందగా మానదు జనుల కళ్ళు మెరిమెట్ల గోలిపే రీతిలో మహా తేజస్సు ఈ ఆలయానికి సొంతం. తెల్లటి రాతిపై చెక్కిన శిల్పాల తీరం ఒక మహాద్భుతం చెప్పవచ్చు. ఈ ఆలయంలో నాలుగు లింగాల మండపాలు దర్శనమిస్తాయి ఐదవ లింగం ఎక్కడ ప్రతిష్టించారనేది కానరాదు. అయితే ఆ దేవాలయన్ని సందర్శించిన అధికారులు ప్రజలు ఐదో గర్భాలయం కనిపించకపోవడం వల్ల దీన్నే రాజుల మిస్టరీగా చెబుతున్నాయి. ఈ నాలుగు ఆలయాలను పిరమిడ్ ఆకారంలో నిర్మించడంలో గురుత్వాకర్షణ అంతిటి శక్తిని కలిగి ఉంటాయని సన్నాతం ధర్మం చెబుతుంది. ఆలయంలో నల్లటి రాయితో నిర్మించిన స్తంభాలు ముఖ మండపం భక్తతులకు ప్రత్యేక ఆకర్షణ వేలుస్తాయి. ఒక ఆలయం మాత్రమే పక్కన నిర్మించబడి ఉంది. రెండు ద్వారాల తూర్పు దిశగా ఒక ద్వారం వెలిసి ఉండగా, ఒక ద్వారం ఉత్తర మరొక ద్వారం దక్షిణ దిశగా ద్వారాలు వెలిసి ఉన్నాయి. పై కప్పు బాగానే చెక్కిన శ్రీ చక్రం చిక్కులను చూపే విధంగా ఉండడం ఆచారాన్ని కలిగిస్తుంది. చోళ రాజులకు నిర్మించిన ఆలయంలో ఆలయానికి ఎదురుగా నంది విగ్రహం సుందరంగా ఉండడం శివునిపై వారుకు ఉన్న భక్తిని చాటుతుంది. ఆలయముఖ ద్వారాలకు క్షేత్రపాలకులకు స్వాగతం పలికేనా గజలక్ష్మి కూలిన రూపాలను చెక్కిన తీరు రాజుల కాలం నాటి శిల్పకళ వైభవానికి తెలుస్తోంది. కొద్దేళ్లపాటు హేంజేరు సామ్రాజ్యంలో 32వేల సినిమాలో హేమావతి రాజధాని కేంద్రంగా ఈ ఆలయం కొనసాగినట్లు ఆధారాలు ఉన్నాయి. అనంతరం శ్రీకృష్ణదేవరాయల పాలన సాగించారని చరిత్ర ఆధారాలు ద్వారా తెలుస్తోంది . ఈ గ్రామాన్ని మల్లయ్య అనే పాలకుడు పాలించారని. అందుకే ఆ గ్రామానికి మలైనూరు నామకరణం చేశారని ఒక గాధ మరొక కథ ప్రకారం మలయనూరులో కొండలు, గుట్టలు మధ్యన వెలసిన గ్రామమే నాడు మల్లూరు అని, నేడు మలయనూరుగా కాలక్రమేనా గ్రామం రూపాంతరం చెందినది. ఈ ఆలయానికి పంచలింగాల ఆలయాలకు ఒక విశిష్టమైన పౌరాణికమైన పారంపర ప్రాధాన్యత సంతరించుకున్న ఘన చరిత్ర కలదు. స్థల పురాణంలో వెళితే ఆనాడు ఈ పంచ జ్యోతిర్లింగాల ఆలయ రాత్రి పది గంటలకు పని ప్రారంభించి తెల్లవారుజామున కోడి కూసే సమయానికి లోగా ఆలయం నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం కాని పాండవులు శివారాధన తపస్సు చేయాలన్న ఐదు లింగాల ఆలయ నిర్మాణ లక్ష్యం. ఐదవ గుడి నిర్మాణం పనులు కార్మికులకు శ్రీకారం చుట్టే లోగా అంజన్న స్వామి ఎక్కడ నీవు వెలిస్తే నాకు పూజలు భవిష్యత్తులో నోచుకోవని భావించి, రాత్రి పది గంటలకే ఓ కోడే రూపంలో కూత కుయగా నాలుగో ఆలయం శిఖరం పైనుంచి రాయిని క్రింద పడేసి వదిలిపోయారని ఒక కథనం ఉంది.

తెల్లవారుజామున 5 గంటలకు గుడి నిర్మాణం పనులు పూర్తి చేయాలని లక్ష్యంతో ఐదు లింగాల భవనాల నిర్మాణం కాగా నాలుగు గంటలకే ఆలయంలో కోడి కూతతో 5 ఆలయం పనులు వీడిక్కడ నుంచి వెళ్లిపోయారన్నది మరో కథనం. ఈ ఆలయంలో ఆనాడే అతిపెద్ద నాగ సర్పం సంచరించేదని చూసిన ప్రత్యక్ష ఆ గ్రామ పూర్వికులు చెప్పేవారు. తమ చరిత్ర పూర్వీకుల చెప్పిన కథనం నేపథ్యం ఇలా. మహాభారతంలోని పాండవులు దండ కార్యాణంలో వనవాసంలో మలయనూరు ప్రాంతంలో పంచ పాండవులు నడియాడినట్టు పురాణం ఉంది. ప్రస్తుతం పిలిచే పెద్ద వంక రాగి మానవ వంక,ఉద్ధం పల్లి వంక చిన్నచిన్న తరంగిణలు ఇప్పుడు కలిగిన పిలువబడే స్థలంలో ఒకచోట కలిసి త్రివేణి సంగమంగా ఏర్పడిన చోటే పవిత్ర స్థలం అని భావించారు. కొంతకాలం ఇక్కడే పాండవులు నివాసం ఏర్పరచుకొని పంచలింగాల ఆలయాన్ని శివారాధన లింగాల ఎదుట తపస్సు చేయుటకు పంచ పాండవులు గొప్ప సంకల్పంతో ఆలయం స్థాపించుకొని కొలిచే వారని ఇది ఆ స్థల పురాణ గాధ. గతించిన కాల ఘట్టంలో చరిత్ర మధ్యన భారతదేశం చరిత్రలో దక్షిణ భారత సుప్రసిద్ధ రాజు వంశీయులైన చోల రాజుల కాలంలో 13,వ శతాబ్దంలో అటు పాండవులకు ఇటు చోళు లకు ఏదో ఒక తెలియని బంధం, అనుబంధం, సంబంధం గట్టిగా బలపడింది చోళులు పరిపాలన హాయంలో మలైనురును సామంత రాజుల పరిపాలనలో ఉన్నప్పుడు శివ ఆరాధన చేసే చోళ రాజులు ఉనికిని కోల్పోయిరు. ఆలయ శిథిల వ్యవస్థలో ఉన్న ఆనాటి పాండవులు పంచలింగాల స్థలంలోకి ఆలయాన్ని పునరుద్దించారు. కాగా గొప్ప శిల్పకళ వైభవం నైపుణ్యంతో ఆలయాన్ని అతి సుందరంగా జిల్లాకి ప్రసిద్ధిగాంచిన రీతిలో నిర్మించడం విశేషం. కాగా అసంపూర్తి నిర్మాణం సుమారు వెయ్యి ఏళ్ల నుండి అప్పటిదాకా అలాగే ఉందని ఆ గ్రామ ప్రజల నమ్మకం. గత 60 ఏళ్ల క్రితం పంచలింగాల ఆలయం చక్కగా సుందరంగా ఉండేది. పలువురు స్వార్ధపరులు ఆలయంలో గుప్త నిధి కోసం ఎత్తవ కాలు జరిపారు. ఇక్కడ నిధి నిక్షేపాలు అనేకం ఉన్నాయని భావించి అక్రమార్కులు సిరి చోరి దారులు బారిన పడి ఆలయం ధ్వంసం చేసి స్థితిలో నేడు మగ్గుతుంది. నంది విగ్రహాలు మన దేవత మూర్తులు, వీరభద్ర విగ్రహాలు కళాఖండాలను వందల సంఖ్యలో మా గాణిలో ఎక్కడ చూసినా అక్కడే కనిపించేవి ఆనాడు మలయనూరు ఇక్కడ పాత గ్రామం వెలిసి ఉండేది. ప్రస్తుతం అవన్నీ కాలక్రమీనా మాట మాయ మయ్యాయి. ఆలయం శివలింగాలను సూచించే తెలుగు సాంస్కృతిక లిపి భాషలో శిలా శాసనం ద్వారా తెలుస్తుంది. ఈ చోళ రాజుల కాలంలో నిర్మించిన ఆ గ్రామ పంచలింగేశ్వర లేదా ఐదు లింగాల ఆలయాన్ని, చెరువును అని నామకరణం చేసినట్టు గుర్తించారు. ఇది మలై నురు గ్రామ పంచలింగాల, లేదా పంచలింగాల ఆలయ చరిత్ర గాథ, మలయనూరు ఆలయ గణ చరిత్ర ఉన్న ఆలయం స్థితి ధననీయంగా నెలకొందని, పలు ప్రభుత్వం, పురాతన శాఖ అధికారులు స్పందించి పంచలింగేశ్వర ఆలయాన్ని ప్రభుత్వ జాబితాలో నమోదు చేయడానికి ఆలయ హద్దులు అలనాటి ఆలయం అద్భుత నిర్మాణం కల వైభవం రేపటి భవిష్యత్తు తరం వారు తిలకించి తరించడానికి గడ్డి ప్రయత్నంతో ప్రభుత్వాలు జీర్ణోదరణ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రామస్తులు, భక్తాదులు కోరారు.

.

## కార్తీక అమావాస్య పురస్కరించుకొని ఆనంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

**దొనకొండ నవంబర్ 20 జన సముద్రం :**

మండల కేంద్రంలో విరాట్ నగర్ లో శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక అమావాస్య పురస్కరించుకొని మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకాలు అరటి మండపాలతో అయ్యప్ప స్వామి వారి పడిపూజ భజన కార్యక్రమంలు ఘనంగా నిర్వహించారు భైరవానంద స్వామి పరివేక్షణలో అర్చకులు మణి బాబు శర్మ కే వెంకటేశ్వర స్వామి గురు స్వాములు శెన్నంశెట్టి వెంకటరావుస్వామిసుబ్బారావు స్వామి అడివయ్యాస్వామి బత్తుల బ్రహ్మయ్య స్వామి ఎం వెంకటేశ్వర గురు స్వాములు అభిషేక పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అధిక సంఖ్యలో దీక్ష దారులు భక్తులు



పాల్గొని శివతాండవంతో పరవశించిపోయారు భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు భిక్ష ఏర్పాటు చేశారు

## వినోద్ కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ



**ఎనికేపాడు: నవంబర్ 20 జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇటీవల విద్యుత్ ఘాతంతో అకాల మరణం చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వినోద్ కుటుంబాన్ని గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ఈరోజు పరామర్శించారు.
కొంతకాలం క్రితం ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో వినోద్ మృతి చెందడం స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ నేపథ్యంలో ఈరోజు వినోద్ నివాసానికి విచ్చేసిన వల్లభనేని వంశీ,ఎనికెపాడు సర్పంచ్ పూర్ణచంద్ర, కాకర్లమూడి సువర్ణరాజు వినోద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
అనంతరం వినోద్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారిని ఓదార్చారు. పుట్టెడు దుఖంలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తూ,వారికి ధైర్యం చెప్పారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఈ సందర్భంగా వంశీ భరోసా కల్పించారు.

## విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: జయ బాబు





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

విశ్రాంత న్యాయమూర్తి పి. జయ బాబు ముస్తాబాద్ శాఖా గ్రంథాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలోనూ ముందుండాలని, అందుకు కావాల్సిన సమాచారం గ్రంథాలయాల్లో ఉంటుందని ఆయన అన్నారు.
గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జయ బాబు మాట్లాడుతూ, తాను చిన్నప్పటి నుంచి సెలవుల్లో గ్రంథాలయంలోనే ఎక్కువ గడిపేవాడినని, తాను ఉన్నత స్థితికి రావడానికి గ్రంథాలయాలు కూడా కారణమని చెప్పారు.?గ్రామ సర్పంచ్ వేమూరి రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం అరగంట పాటు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవాలని సూచించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మేచినేని విజయ సారధి మాట్లాడుతూ, ముస్తాబాద్ గ్రామంలో దాదాపు 60 సంవత్సరాల నుంచి గ్రంథాలయం ఉందని, దాన్ని ఉపయోగించుకోవాల్సిన బాధ్యత నేటి బాల బాలికలదేనని అన్నారు.
ఈ కార్యక్రమంలో జాహ్నవి స్కూల్ కరస్పాండెంట్ శివ పార్వతి, లైబ్రేరియన్ జ్యోతి కుమారి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
వారోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా పరిశుభ్ర పచ్చని పంచాయతీల దిశగా శిక్షణా కార్యక్రమం.

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.నవంబర్,తేది 20**




అల్లూరి జిల్లా,కొయ్యూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాడు సుస్థిర భివృద్ధి లక్ష్యాల సాధనలో కీలకమైన పరిశుభ్ర పచ్చని పంచాయతీల నిర్మాణానికి సంబంధించిన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు,విఓఎలు పాల్గొన్నారు.
మండల ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా కొనసాగింది.
గ్రామాలలో చెత్త నిర్వహణ,పారిశుధ్యం మరియు ప్రజారోగ్య పరిరక్షణ విషయాల్లో అవగాహన పెంచేందుకు ఈ శిక్షణ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.చెత్త తయారీ దశ నుంచి సంపద సృష్టి వరకు ప్రతి దశలో కీలకమైన తడి,పొడి చెత్త వేరుచేయడం అత్యంత ప్రధానమని ఎంపీడీవో గారు ఈ సందర్భంగా చెప్పారు. చెత్తను వర్గీకరించి స్వచ్ఛ రాయబారి/క్లాప్ మిత్రాలకు అందజేస్తే గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడడమే కాకుండా ప్రజారోగ్యం కూడా బాగుంటుందని ఆయన పేర్కొన్నారు.తదుపరి ప్రధాన శిక్షకులు బాబురావు మరియు కె.టి.నాయుడు శిక్షణార్థులను ఉద్దేశించి పలు కీలక సూచనలు,మార్గదర్శకాలు వివరించారు.
పర్యావరణ పరిరక్షణ,చెత్త నిర్వహణలో కొత్త విధానాలు, గ్రామస్థాయి ఆరోగ్య భద్రత వంటి అంశాలపై వారు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, వాలంటీర్లు శిక్షణ పట్ల ఆసక్తి చూపుతూ పరిశుభ్రమైన పంచాయతీల నిర్మాణంలో భాగస్వాములవుతామని తెలిపారు.

## బొలెరో ఢీకొని ఆటో డ్రైవర్ పరిస్థితి విషమం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 20:**

మదనపల్లి బి.కె పల్లి కాలనీ వద్ద బుధవారం రాత్రి ఆటోను బొలెరో ఢీకొని ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఖాజాపీర్ కొడుకు ఆటో డ్రైవర్ మహమ్మద్ రఫీ (45) ఓ మహిళ కాలనీకి ఆటోలో తీసుకు వెళుతుండగా, మసీదు సమీపంలో బొలెరో ఢీకొని ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులుబాదితులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సల అనంతరం వారి పరిస్థితి విషమించగా రుయాకు వెళ్లాలని డాక్టర్లు రెఫర్ చేశారు.

# మమతల పందిరి సేవకు అంతర్జాతీయ గుర్తింపు

**వీరవల్లి:నవంబర్ 20 జనసముద్రం ప్రతినిధి సురేష్**

మమతల పందిరి సేవా సమితి గ్రామం స్థాయిలో మొదలై ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ సంస్థ సేవ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఇంటర్నెట్‌ను వాడుకుంటూ వేలాది మందికి సహాయం చేయడంలో ముందుంది.
ఒక చిన్న గ్రామంలో మొదలైన వీరి సేవ, పట్టణాలు, దేశం దాటి విదేశాల్లోని మన తెలుగు సంస్థ తానా (తానా) దృష్టిని ఆకర్షించింది.
మమతల పందిరి వ్యవస్థాపకుడు లంక రమేష్‌కు అమెరికాతానా ప్రతినిధులు సన్మానం చేయడం
ఈ సంస్థ సేవకు దక్కిన పెద్ద గౌరవం.
ఈ సన్మానం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో వీరవల్లి గ్రామంలో జరిగింది.
సేవ మార్గంలో అడ్డంకులను దాటుతూ వెళ్తున్న లంక రమేష్‌కు ఇది మరో గుర్తింపు. ఈ గౌరవం ఆయన సేవా స్ఫూర్తిని పెంచుతుంది. చిన్న గ్రామం నుండి మొదలైన మమతల పందిరి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం, అది వీరవల్లి ఊరి నుండి ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యేవెంకట్రావు అన్నాడు.
లంక రమేష్ మాట్లాడుతూ సేవ అంటే ఒకరి జీవితాన్ని మార్చడం మాత్రమే కాదని, వేల మందిలో వెలుగు నింపే శక్తి అని చెప్పాడు. మమతల పందిరి ఇప్పటివరకు సాధించిన విజయాలు కొంత దూరం




చేర్చినా, ఇంకా చాలా ప్రయాణం ఉందని, ఆ ప్రయాణం ప్రేమ, నమ్మకం, తోటి వారి సహకారంతోనే సాగుతుందని అన్నాడు.
సామాజిక సేవలో మరింత విస్తరించేందుకు త్వరలో మొదలుపెట్టబోయే అనాథ శరణాలయం పనులకు ఈ సన్మానం ఉత్సాహం ఇచ్చిందని, తనలో కొత్త నిబద్ధతను పెంచిందని లంక రమేష్ చెప్పాడు. గ్రామం నుండి రాష్ట్రం, దేశం, విదేశాల దాకా గుర్తింపు పొందిన ఈ ప్రయాణంలో ప్రజలు చూపిన అభిమానమే తన బలం అని భావోద్వేగంతో తెలిపాడు.
ఎందరో జీవితాలలో వెలుగు నింపిన ఈ సేవా సంస్థకు, ప్రయాణించే ప్రతి దారిలో తోటి వారి ప్రేమ, మద్దతే పెద్ద బలం. ఇకపై కూడా వారి ప్రేమ, ప్రోత్సాహమే ఆశిస్తున్నట్లు లంకా రమేష్ చెప్పాడు.
తానా అసోసియేషన్ వరకు సేవలను తీసుకు వెళ్ళడంలో సహాయం చేసిన కలపాల రాజబాబుకు మరియు తానా అసోసియేషన్‌కు, వీరవల్లి గ్రామ ప్రజలకు, మమతల పందిరి సభ్యులకు, పోషకులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పాడు.

## షిరిడి సాయి ఇండియన్ గ్యాస్ భద్రతా సర్వే








**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,నవంబర్20:**

ఒంటిమిట్ట మండల పరిధిలోని రాచగుడి పల్లి పంచాయతీ లోని రాచపల్లి సీతాపురం నంద నగర్ రాచగుడిపల్లి గ్రామాలలోగురువారంమాధవరం షిరిడి సాయి ఐఓసీఎల్ ఇండియన్ గ్యాస్ భద్రతా సర్వే నిర్వహించ చారు. గ్యాస్ సిలిండర్ తెచ్చుకున్న కస్టమర్ ఇంటి దగ్గరికి వెళ్లి గ్యాస్ పొయ్యి దగ్గర చెక్ చేసి వారికి సలహాలు సూచనలు వివరించారు. షిరిడి సాయి ఐఓసీఎల్ ఇండియన్ గ్యాస్ ఎంప్లాయర్ బి మధుసూదన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ సర్వే నిర్వహించబడును అని తెలిపారు మేము శిరిడీసాయి ఐఓసీఎల్ ఇండియన్ గ్యాస్ కంపెనీ నుండి వచ్చాము ఐదు సంవత్సరాలకు ఒక్కసారి గ్యాస్ రెన్యువల్ చేస్తాము మీరు గ్యాస్ ఏ విధంగా వాడుతున్నారు చెక్ చేస్తాను ఐదు సంవత్సరాలకు ఒకసారి పైపు మార్చుకుంటున్నారా రెగ్యులేటర్ మార్చుకున్నారా పైపు ఎమన్నా లీక్ అవుతుందా అని చెక్ చేస్తాము కష్టమని అడిగి తెలుసుకుంటాము అయ్యో గ్యాస్ పొయ్యి దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసి ఫోటో తీసి పైకి పంపిస్తాం ఐ యామ్ ఏ సెల్ కంపెనీ ద్వారా పది లక్షల నుండి 30 లక్షలు వరకు ఏదైనా ప్రమాద చేత ఏదైనా ప్రాణం నష్టం ఆస్తి నష్టం జరిగితే ఇన్సూరెన్స్ ఉంటుందని ఐదు సంవత్సరాలకు ఒకసారి మెడిట్ ఇన్స్పెక్షన్ జరుగుతుంది 240 రూపాయలు కంపెనీ కట్టవలెను గ్యాస్ రెన్యువల్ కచ్చితంగా కట్టాలి కస్టమర్ కు గ్యాస్ పై దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు నూనె వస్తువులు కరెంటు వైర్లు పప్పు కుక్కర్లు రైస్ కుక్కర్లో పెచ్చు మిక్సీలో గ్యాస్ దగ్గర మంటలు ఎక్కువగా వస్తాయి అందువల్ల గ్యాస్ సిలిండర్ దగ్గర ఇలాంటి వస్తువులు దూరంగా పెట్టాలి అలాగే వంట కార్యక్రమం అయిపోయిన తర్వాత అండర్ కింద బటన్ ఆఫ్ చేయాలి ఐదు సంవత్సరాలకొకసారి వైపు రెగ్యులేటర్ మార్చుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలోషిరిడి సాయి ఐఓసీఎల్ ఇండియన్ ఎంప్లాయిస్.బందిలిమధుసూదన్మద్దిలేటి రాధాకృష్ణ ప్రహల్లాద గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు

## గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలి : యార్లగడ్డ





**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలు అన్నిటిని డిజిటలైజేషన్ చేసి గ్రంథాలయాల్లో నిక్షిప్తమైన విజ్ఞానాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం గన్నవరం గ్రేడ్-1 గ్రంథాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయటం ద్వారా గ్రంథాలయాల్లోని విలువైన సంపదనుభావిభారతపౌరులకుఅందించగలుగుతామన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని దీని నివారించేందుకు డిజిటల్లైజేషన్ ఒక్కటే మార్గం అన్నారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో ఉద్యమాల విశేషాలను ప్రజల చేరవేసి, వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడేవన్నారు. 2000 సంవత్సరం వరకు గ్రంథాలయాలకు పాఠకుల ఆదరణ బాగుండేదని అనంతరం సాంకేతిక పరిజ్ఞాన ఉపందుకోవటంతో గ్రంథాలయాలమనుగడప్రశ్నార్థకంగామారిందన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అందరూ శాసనసభ ఆవరణలోని గ్రంథాలయానికి వెళ్లి సీనియర్ నాయకుల ప్రసంగాలను తెలుసుకోవాలని ఎన్.డి.ఏ ఎమ్మెల్యేలసమావేశంలోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించినట్లు యార్లగడ్డ తెలిపారు.
గ్రంథాలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు మంత్రి నారా లోకేష్ తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నర్రా సీతారామారావు, గన్నవరం ఇన్చార్జి సర్పంచ్ పాలడుగు నాని, మండల తెలుగుదేశం అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ఎంపిటిసిలు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు బోడపాటి రవి, జాస్తి విజయభూషణ్ కుమార్, మేడేపల్లి రమ, మోర్ల నాగబాబు, అన్నే హరికృష్ణ, గ్రంథాలయ అధికారి కే. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు లో బహుమతుల ప్రధానోత్సవం.

**జనసముద్రం న్యూస్,నవంబర్ 20**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల శాఖ గ్రంథాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం,బహుమతుల ప్రధానోత్సవం గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీనివాసకాలేజీప్రిన్సిపాల్దుర్గాదేవి, ద్వారకాతిరుమల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ వాణి, సంస్కృత ఉన్నత పాఠశాల హెచ్ఎం శేషు, సెయింట్ జేవియర్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీవా,గురుకులపాఠశాలప్రిన్సిపల్పద్మావతివిచ్చేశారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ పోటీలలో గెలుపొందిన స్కూల్ విద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతులు అందజేశారు.
ఈ బహుమతులను రామాయణం కేశవాచారి స్పాన్సర్ చేశారు.
అనంతరంముఖ్యఅతిథిగావిచ్చేసిన వారికి కేశవాచారి చేతుల మీదగా అతిథులకు ఆత్మీయ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత ఉన్నత పాఠశాల టీచర్ సుధాకర్, సెయింట్ జేవియర్ స్కూల్ టీచర్ యేసు రత్నం ,నాగరాజు, గురుకుల పాఠశాల టీచర్ రాధా ,న్యూ కీర్తి స్కూల్ టీచర్ రవీంద్ర, గ్రంథాలయ అధికారి ఎన్.
సి. హెచ్. రామకృష్ణ, విద్యార్థులు, పాఠకులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం - కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్20**

చింతలపూడి నగర అధ్యక్షులు కొప్పుల నాగు అధ్యక్షుతన, మాజీ AMC చైర్మన్ / జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వరరావు నివాసం వద్ద నాయకుల సమక్షంలో జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గున్న చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు

ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనేతలు జడ్పీటీసీ, నీరజ సుధాకర్ ఎంపీపీ రాంబాబు సొంగ సందీప్ మిరియాల దిలీప్ చిలుకూరు జానారెడ్డి చల్లా బత్తుల శ్రీనివాస్ ఆతుకూరి సుబ్బారావు కాటూరి ఏలియా బండార్ గోపి కాంతారావు ఇమ్మానేలు ఎంపీపీలతో పాటు మరియు రాష్ట్ర, డిస్ట్రిక్ట్, నియోజకవర్గం, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్సులు, ఎక్సక్యూటివ్ మెంబెర్స్, ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, వివిధ విభాగాలా మాజీ అధ్యక్షులు, డైరెక్టర్లు మండల/నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

## మానసికంగా అస్వస్థతకు గురైన యువకుడికి పోలీసుల స్పందన ఆదర్శం





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్20**

ఏలూరు జిల్లా పాత చింతలపూడికి చెందిన గుమ్మల నరేంద్ర అనే 30 ఏళ్ల యువకుడు గత కొంతకాలంగా మానసిక ఆందోళనతో బాధపడుతున్నాడు. మానసిక అస్థిరత కారణంగా ఒంటి మీద బట్టలు లేకుండా గ్రామంలో తిరుగుతూ, తల్లిదండ్రులపై దాడి చేసే సంఘటనలుచోటు చేసుకుని గ్రామస్థులను ఆందోళనకు గురిచేశాయి.

ఈ వ్యవహారాన్ని గమనించిన పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న శ్యామ్ వెంటనే స్పందించారు. తన సొంత డబ్బులతో నరేంద్రను సమీపంలోని కటింగ్ షాప్‌కు తీసుకెళ్లి గడ్డం, జుట్టు కట్ చేయించి శుభ్రం చేయించారు.

అనంతరం అతడిని ఎస్ఐ సమక్షంలో కౌన్సిలింగ్ కోసం స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది పోలీసుల ఈ మానవతా చర్య గ్రామంలో ప్రశంసలు పొందుతోంది.

మానసిక సమస్యలతో బాధపడే వ్యక్తులను శిక్షించడం కన్నా, సహాయం అందించడం, పునరావాసానికి దోహదపడడంఅవసరమనిస్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

## కారంపూడి లో జరిగే చాపకుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 20:**

పల్నాటి వీరుల మహోత్సవం సందర్భంగా మూడో రోజైన శుక్రవారం నిర్వహించే సహపంక్తి భోజనం "చాపకూడు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాచర్లఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో కోరారు.

స్థానిక వీర్ల దేవాలయం ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటలకునిర్వహించేఈకార్యక్రమంలోవీరాచారవంతులు , ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ప్రకృతి వ్యవసాయంతోనే సాగు బాగుంటుంది..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



**జనసముద్రం న్యూస్, కారంపూడి, నవంబర్ 20**

ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం కారంపూడి మండల పరిధిలోని కాకానివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కోదాటి వరప్రసాద్ రావు, డాక్టర్ సరళాదేవి లకు సంబంధించిన పండ్ల తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ప్రకృతి సేద్యంలో వారు అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ ప్రకృతి సేద్యం వైపు మొగ్గు చూపిన నాడే అధిక దిగుబడులు సాధ్యపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ నాగేంద్ర తండ్రి సుబ్బన్న భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రెడ్డెయ్య యాదవ్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం నవంబర్ 20**

లక్కిరెడ్డి పల్లె మండలం మద్దిరేవుల పంచాయతీ రాచపల్లె కు చెందిన మాజీ సర్పంచ్ నాగేంద్ర తండ్రి సుబ్బన్న మరణించిన విషయం తెలుసుకుని సుబ్బన్న భౌతిక కాయానికి పూలదండ వేసి నివాళులు అర్పించిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ సుబ్బరాజుహరినాథ్,ఆంజనేయులు,రామరాజు,నాగేంద్ర , బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

## వైద్యుల సూచనలతో పశుపోషణ లాభదాయకం : యార్లగడ్డ







**హనుమాన్ జంక్షన్ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

పశువుల పోషణ లాభసాటిగా ఉండాలంటే వైద్యుల సూచనలను, సలహాలను పాటించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పశు పోషకులకు సూచించారు. మండల కేంద్రమైన బాపులపాడు లో పశుసంవర్ధక శాఖ, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మెగా పశువైద్య శిబిరాన్ని గురువారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా గోవులకు గోపూజ చేసిన అనంతరం ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పశు పోషణ మన ప్రాంతంలో వారసత్వంగా వచ్చిందని, రైతులకు వ్యవసాయంతో పాటు పశుపోషణ ద్వారా అదనపు ఆదాయం వచ్చేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పశు పోషణ భారంగా మారిందని పేర్కొన్న ఆయన వైద్యుల సూచనలు పాటించి పశు పోషణను లాభసాటిగా మార్చుకోవచ్చన్నారు. వట్టి పోయిన పశువులను కబేళాకు విక్రయించకుండా సరైన వైద్య చికిత్స చేయిస్తే మళ్లీ గర్భధారణ చేసే అవకాశం ఉందన్నారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కూటమి నాయకులతోపాటు పశు వైద్యులు సైతం తమవంతు కృషి చేయాలని కోరారు. మూగజీవాలకు వైద్యం చేయటం ఎంతో పుణ్య కార్యక్రమముగా యార్లగడ్డ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరంగా ఇబ్బందికరంగా మారిందన్నరు. గన్నవరం నియోజకవర్గంలో సొంత నిధులతో సర్వే చేయించగా, మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు

మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు మైక్రో ఫిల్టర్ల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాపులపాడు పశు వైద్యశాలను మెరక చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన యార్లగడ్డ మండల పరిషత్ నిధులతో మెరక పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్వాహకులను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, ఉపసర్పంచ్ దుట్టా శ్రీమన్నారాయణ, టిడిపి నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ళ గోపాలకృష్ణ, కొమ్మారెడ్డి రాజేష్, మూల్పూరి సాయి కళ్యాణి, మొవ్వ వెంకటేశ్వరరావు, అట్లూరి శ్రీను, మొవ్వ వేణుగోపాల్, చిన్నాల చిన్నా, కడవకొల్లు రాజేష్, తాడిశెట్టి శ్రీను, షేక్ సత్తార్, మున్నంగి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ జెడి ఎన్ నరసింహులు నేతృత్వంలో డిడి చంద్రమోహన్, ఏడీలు ఎం. బాలకృష్ణారావు, ప్రమీలారాణి, పశు వైద్యులు మల్లిబాబు, అభిలాష్, రేవతి తదితరులు పశువులకు వైద్య చికత్సలు చేసి ఉచితం గా మందులు అందచేశారు.

కార్యక్రమం అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూమాటి ప్రసాదరావును ఎమ్మెల్యే యార్లడ్డ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పశు వైద్య శిబిరం ప్రారంభించడానికి బాపులపాడు వచ్చిన యార్లగడ్డకు గ్రామ ప్రధాన రహదారి పొడవునా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. జాతీయ రహదారిపై బాపులపాడు రోడ్డు నుండి వైద్య శిబిరం జరిగే పశు వైద్యశాల వరకు రహదారి పై మహిళలు హారతులతో స్వాగతం పలికారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికే ప్రజా దర్బార్..!

- సమస్యలపై నిర్లక్ష్యం తగదు ..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్,వెల్దుర్తి, నవంబర్ 20**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..

ప్రజాసమస్యలపైఅధికారులునిర్లక్ష్యంవహించకూడదని,అధికారులస్థాయిలోనేసమస్య పరిష్కారం కావాలని సూచించారు.

**ప్రజాదర్బార్ కు 35 అర్జీలు..!**

ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా దర్బార్ లో వివిధ సమస్యలపై ప్రజలు 35 అర్జీలు అందించారు. వీటిల్లో దాదాపు ఎక్కువ శాతం వైసీపీ హయాంలో జరిగిన భూకబ్జాలు, భూముల మాఫియా, స్థల వివాదాలు, కొత్త పించన్లు అందించాలని, ఇంటి ముందు బజారు ఆక్రమణ చేసుకొని బెదిరిస్తున్నారని వంటి పలు అంశాలపై కక్షిదారులుఅర్జీలరూపంలోఫిర్యాదులు అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## రైతుల అభివృద్ధే సహకార సంఘాల లక్ష్యం.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 20**
**ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల**

ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం లో అంతర్జాతీయ సహకార వారోత్సవాలు గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ద్వారకా తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధే సహకార సంఘాల లక్ష్యమన్నారు . ప్రజలు ముఖ్యంగా రైతులు చేయి చేయి కలిపి సమిష్టిగా ముందడుగు వేస్తేనే ప్రయోజనాలు పొంది అభివృద్ధి సాధించగలుగుతారన్నారు.

ఈ కార్యక్రమంలో నాబార్డ్ డి డి ఎం టి అనిల్ కాంత్, గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ నవనీత్ , డిసిసిబి ఏలూరు డి పి డి ఎం సాయి కిరణ్,పరమేశ్ మండల వ్యవసాయ అధికారి చెన్నకేశవులు ,మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి ,సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, తుంపాటి సత్యనారాయణ ,గుండుగోలనుకుంటా సొసైటీ చైర్మన్ అద్దంకి రామచంద్రశేఖర్ ,మండల పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు చింతమనేని హనుమంతరావు ,సొసైటీ కార్యదర్శి కిషోర్ ,మండల ఐ టి డి పిఅధ్యక్షులు ఏపూరి కిషోర్ , బోట్ల సాయి , అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సెంట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**జనసముద్రం న్యూస్,నవంబర్20**
**జ్ఞానాపురం,విశాఖపట్నం,,**

సెంట్ జోసెఫ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (ఆటోనమస్), విశాఖపట్నం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 20 నుండి 26 నవంబర్ 2025 వరకు జరిగే ప్రత్యేక శిబిరం ఈరోజు కళాశాల దత్తత గ్రామమైన సెబాస్టియన్ కాలనీ, జ్ఞానపురం లో ప్రారంభమైంది. ఈ శిబిరం యువజన వ్యవహారాలు మరియు క్రీడాశాఖ, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారులు, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం సహకారంతో నిర్వహించబడుతోంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. మణిక్య కుమారి నాయకత్వంలో ఎంపిక చేసిన 50 మంది వాలంటీర్లు సేవా కార్యక్రమాలు ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం 41వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి కొడిగుడ్ల పూర్ణిమ మరియు శ్రీ బి. రాము, జోన్–5 జోనల్ కమిషనర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులు, స్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పేదలు మరియు వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న ఎన్ఎస్ఎస్ సేవలను ప్రశంసించారు. సమాజ అవసరాలకు ఎల్లప్పుడూ స్పందించే ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. అలాగే, శ్రీ కోడిగుడ్ల శ్రీధర్ గారు శిబిరంలో గుర్తించిన ఒక పేద క్యాన్సర్ రోగికి ?5,000 ఆర్థిక సహాయం అందించారు.కంటి ఆపరేషన్ చేయించుకున్న రోగులకు కళ్ళజోడు ఖర్చులను కూడా భరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. డా. మణిక్య కుమారి మాట్లాడుతూ, ఈ వారం నిర్వహించబోయే సేవా కార్యక్రమాలను వివరించారు.

ముఖ్యంగా: ఉచిత ఆరోగ్య మరియు వైద్య శిబిరాలు ఉచితకంటి పరీక్షలు మహిళలకు ఎంట్రప్రెన్యూర్షిప్ శిక్షణ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు

కళాశాల యాజమాన్యం తరఫున సిస్టర్ దీపాలీ విద్యార్థుల సేవా స్ఫూర్తిని ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ శ్యాజి పీ.డీ. శిబిరం నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తూ, ఎన్ఎస్ఎస్ బృందం చేస్తున్న సామాజిక సేవను అభినందించారు. ఈ ప్రత్యేక శిబిరం 26 నవంబర్ 2025 వరకు కొనసాగి, సెబాస్టియన్ కాలనీ ప్రజల్లో ఆరోగ్య అవగాహన, నైపుణ్యాభివృద్ధి మరియు పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా చేసుకుంది.



# మొక్కజొన్న విత్తన పంట బకాయిలు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యం.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 20**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

మొక్కజొన్న విత్తన పంట బకాయిలు సీడ్ ఆర్గనైజర్ వెంటనే చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటూ మొక్కజొన్న విత్తన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఉదయం మండలం లోని పంగిడిగూడెం శివారు హనుమాన్ గూడెంలో మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ చిలక అప్పారావు ఇంటి ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం - ఆంధ్రప్రదేశ్ విత్తన రైతుల సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులు 2వ రోజు రిలే దీక్షలు నిర్వహించారు. మా విత్తన సొమ్ములు మాకు వెంటనే ఇవ్వాలంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ నుండి రైతులు ఇవ్వాల్సిన మొక్కజొన్న విత్తన పంట బకాయిలు 18 లక్షల 65 వేల రూపాయలు వెంటనే రైతులు చెల్లించాలని డిమాండ్ చేశారు.



సంబంధిత అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసి గత మూడు నెలలుగా బాధిత రైతులు తిరుగుతున్నా బకాయిలు ఇప్పించి న్యాయం చేయకపోవడం దారుణమని విమర్శించారు. ఏమీ చేయలేమని అధికారులు,పోలీసులు చేతులెత్తేయడం తగదన్నారు. మొక్కజొన్న విత్తన రైతుల మోసగించిన సీడ్ ఆర్గనైజర్ నుండి మోసపోయిన రైతులకు సొమ్ములు ఇప్పించేలాతగుచర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు.

ఎంతో కష్టపడి అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంట పండించి ఆర్గనైజర్ కు అప్పగిస్తే కంపెనీల నుండి సీడ్ డబ్బులు తెచ్చుకుని రైతులకు చెల్లించకుండా తప్పించుకుని తిరుగుతూ మోసగించిన ఆర్గనైజర్ ను తక్షణమే అరెస్టు చేసి, చీటింగ్ కేసులు బనాయించి రైతులకు సొమ్ములిప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అవసరమైతే అతని ఆస్తులు జప్తు చేసి మొక్కజొన్న విత్తన రైతులకు విత్తన పంట సొమ్ములు చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, మండల కార్యదర్శి గుర్రం రాంబాబు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదన్నారు.

ఈ రిలే దీక్షల్లో బాధిత రైతులు వీరవల్లి శివ నాగరాజు, వీరవల్లి మోహనరావు, వీరవల్లి నాగ వెంకట్రావు, వీరవల్లి నాగరాజు, వీరవల్లి నాగేంద్రం, గుర్రంపాపారావు, కంంచిపెట్టి రాజు, చిలక సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపద లో ఉన్న భక్తులకు తక్షణమే నాగసర్పంలో ప్రత్యక్షమవుతా.

- కార్తీక మాస చివరి రోజున అజ్జ య్య స్వామికి ప్రత్యేక పూజలు.
- ఐదు రకాల పూలమాలతో సుందరంగా అలంకరించి, భక్తుడు ఉపవాస దీక్షలో ఉంటాడు.
- దుష్ట శక్తులను పటా పంచలు చేసే నాగప్ప.
- 101, నిమ్మకాయ హారంతో కోర్కెలు తీర్చుకున్న భక్తులు.
- కార్తీక మాసం చివరి రోజున, భక్తిశ్రద్ధలతో, భజనలు, నియమనిష్టితో పూజలు చేపట్టారు.

**కుందుర్పి నవంబర్ 20 జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలిసిన అజ్జయ్య స్వామి కార్తీక మాసం చివరి రోజు అమావాస్య సందర్భంగా 50 మంది భక్తులు దాకా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.
అజ్జయ్య స్వామి శిష్యుడు తిప్పే స్వామి అమావాస్య రోజు ఉపవాస దీ క్షను ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు ముగించుకునే దాకా పచ్చి మంచినీళు కూడా ముట్టకుండా పూజలను నిర్వహిస్తారు. భక్తులు అజ్జయ్య స్వామికి, బొరుగుల రాసి,



నిమ్మకాయ హారం, పాయసం, పాలు, ఐదు రకాల పండ్లు, ఐదు రకాల పువ్వులు లతో అలంకరించి
అజ్జయ్య స్వామి తిప్పే స్వామి ఒంటిలోకి నాగసర్పం రూపంలో ప్రవేశించి అతని ఒంటి లో పాలు తాగి భక్తుల సమస్యలను తెలుసుకొని ఒక నిమ్మకాయతో సమస్యలను మటమాయం చేసాడు. భక్తులు కోర్కెలు తీర్చినప్పటికీఅజ్జయ్యస్వామికిరకరకాలపూలమాలతో,



ఆకుపూజ,విభూతి,గంధం తల పైన పెట్టుకుంటారు. అలాగే సంతాన భాగ్యం లేని వారికి సంతానం కల్పించి భక్తులను తన సొంత కుమారులు, కుమార్తెలుగా భావించి భక్తులకు అష్టైశ్వర్యాన్ని కల్పించి ప్రతి అమావాస్య పౌర్ణమి రోజు భక్తి భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సీఐ నరసింహారాజును ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 20**

ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ను గురువారం మర్యాదపూర్వకంగా మండల జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ ప్రతినిధి బి వెంకటరమణ నాయుడుతెలుగుదేశంపార్టీనాయకులుమర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన నాయకులు
ఈ కార్యక్రమంలో శాలువా పుష్పగుచ్ఛము ఇచ్చి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు టిడిపి నాయకులు బొబ్బిలి రాయుడు సాలాబాద్ బుజ్జి ఎంపీటీసీ భాష శివ శంకర్ దాదా మైనార్టీ సెల్



అధ్యక్షుడు మహిమ భాష చంద్రశేఖర్ వినీసు



రోశయ్య కామరాజు కలిసిన వారిలో ఉన్నారు

# మెట్ట లో నేరుగా విత్తే వరి పంట సాంకేతికత మీద రైతు శిక్షణ కార్యక్రమం.



**జనసముద్రం న్యూస్, నవంబర్ 20**

నంద్యాల జిల్లా, మిద్దూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో కిసాన్ క్రాఫ్ట్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు కమల్ హుస్సేన్ మరియు జహీరా బీ పొలం నందు SDSR 1014,SDSR 1007 రకాలను డెమో పద్ధతిలో సాగు చేశారు.
ఈ సందర్భంగా అగ్రినామిస్ట్ ఓంనాథ మాట్లాడుతూ ఆరుతడి పద్ధతిలో ఆయిల్ ఫామ్ పంట నందు



అంతర పంట గా వరి పంట ను సాగు చేయడం జరిగింది అని ఈ పద్ధతికి నీరు చాలా తక్కువ వినియోగిస్తూ అంతర పంట గా సాగు
చేసుకోవడానికి అనుగుణంగా మా కిసాన్ క్రాఫ్ట్ అభివృద్ధి చేసిన వరి రకాలు సరిపోతాయని తెలిపారు, సేల్స్ మేనేజర్ సురేష్ గారు మాట్లాడుతూ కిసాన్ క్రాఫ్ట్ కంపెనీ నందు పంటకు కావాల్సిన ప్రతి మెషిన్ లు అందుబాటులో ఉన్నాయి అని



సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించి సబ్సిడీ నందు పొందవచ్చు అని తెలిపారు. అగ్రికల్చర్ ఆఫీసర్ మల్లికార్జున మాట్లాడుతూ కిసాన్ క్రాఫ్ట్ కంపెనీ గురించి మరియు వరి పంట సాగు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి శ్రీనాథ్, ఏఈఓ అశోక్, Vha కిరణ్, రైతులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భర్త మృతి తీరని లోటు

## మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ నవంబర్ 20**

మండలంలోని మద్దిరేవుల గ్రామంలోని వంకగడ్డ రాచపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ భర్త పీలం సుబ్బన్న (88) అనారోగ్యం తో నిన్నరాత్రి మృతి చెందారు. ఈరోజు ఉదయం లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే, వై ఎస్ ఆర్ పార్టీ హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి మృతుని భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈయనతో పాటు ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు సుబ్బరాజు, నాగేంద్ర, మదన్మోహన్ రాజు, జమీల్,నాగిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం

## ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**చిన్నమండెం జనసముద్రం న్యూస్ నవంబర్ 20**

మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిప్రజాదర్బార్‌కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.
పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు.
ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు...
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ
ఓటమి ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తున్నామని పేర్కొన్నాడు పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు

# నేడు ప్రజా దర్బార్ లో చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ నవంబర్ 21**



ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజల సమస్యలను స్వయంగా విచారించి సంబంధిత అధికారుల చే పరిష్కార మార్గం చూపుటకు నియోజకవర్గంలోని ఎన్నో రకాల సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు పార్టీలకు అతీతంగా పాల్గొని వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపబడుతుందని రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి ప్రత్యేకంగా పత్రికారంగానికి తెలిపారు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1=00, వరకు ప్రజల సమస్యలను స్వీకరించి అందరికీ న్యాయం జరిగే విధంగా పరిష్కార మార్గం చూపుతానని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి తెలిపారు.



# నేడు కార్యకర్తల సమన్వయ సమావేశాలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 20 ద్వారకాతిరుమల.**

నల్లజర్ల మండలం లో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రకాశరావు పాలెం గ్రామంలో వాటర్ ప్లాంట్ వద్ద ఆయా గ్రామాల నుంచి నాయకులతో పాటు గ్రామ కమిటీ, బూత్ కమిటీలు,అనుబంధ కమిటీలు సభ్యులందరూ వారికి కేటాయించిన సమయంలో తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కోరారు.ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్విరామంగా 12 గంటలపాటు యజ్ఞం లాగా ప్రజల సమస్యలను విని వాటిని పరిష్కరించే బాధ్యతను స్వయంగా తీసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

# చండీ హోమం లో పాల్గొన్న కుర్రి శివారెడ్డి

**జనసముద్రం న్యూస్, సత్రశాల, నవంబర్ 20:**

సత్రశాల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ శివారెడ్డి కుటుంబ సమేతంగా గురువారం చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.
ఆలయ అర్చకులు ,పురోహితుల వేదమంత్రాలమధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
Telugu Daily
Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram